ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 25, డిసెంబర్ 2024 16 పేజీలు





## లోక రక్షకుడు క్రీస్తు .. జన్మదినం


-జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ సందడి

-విద్యుదీపాలలో చర్చీల అలంకరణ

ఖమ్మంకల్చరల్ ప్రభాతవార్త

లోక రక్షకుడైన యేసుక్రీస్తు ప్రభు జన్మదిన

2 లో..







# అనుకున్నదొక్కటి.. అయిందొక్కటి

2 లో..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు,ఎంపిపిలు, జెడ్పి చైర్మన్ల ఎంపిక వ్యవహారం అనుకున్నట్లు కాకుండా బోర్ల పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేండ్ల పాటు రిజర్వేషన్లు కొనసాగేలా 2018లో ఒక చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టం ప్రకారం పదేండ్లపాటు రిజర్వేషన్లు మారవు. కానీ ఇటీవల రేవంత్‌రెడ్డి నాయకత్వాన గడిచిన ఆసెంబ్లీ సమావేశాల్లో రిజర్వేషన్ల ప్రక్రియ ఐదేండ్ల ఒకసారి కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్ధులో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పదేండ్ల నిబంధనలు మారవు అని ప్రకటించింది. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వ నిబంధనలను రద్దు చేసి ఐదేండ్లకు కుదిస్తూ రిజర్వేషన్ల చట్టాన్ని కూడా మార్చింది.

### ముగ్గురు మంత్రుల నిర్ణయంతో స్థానిక సంస్థల ఆశావాహుల్లో ఆందోళన

గత పదేండ్లుగా సర్పంచ్‌గా ఉంటూ మరో ఐదేండ్లు కూడా తానే సర్పంచ్‌నని ఆపంచాయితీల్లో భారీగా ఖర్చుపెట్టిన అభ్యర్ధులు తలపట్టుకున్నారు. ఒక ప్రభుత్వం క్యాబినేట్ స్థానిక సంస్థల రిజర్వేషన్లు పదేండ్లు అని నిర్ణయించగా అటు తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేండ్లకు కుదించడంతో గ్రామ పంచాయితీల్లో గెలుపుకోసం ఇప్పటికే మూడు పద్దతుల ద్వారా బుజ్జగింపుల ద్వారా తన బలాన్ని నిలుపుకుంటున్న అభ్యర్దులు నెత్తిన కాంగ్రెస్ గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయం తాటికాయపడ్డట్లయింది.

ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయతీలు 5389 వార్డు మెంబర్లు ఉన్నారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 481 గ్రామ పంచాయితీలు, 4232 వార్డు మెంబర్లకు ఎన్నికలు జరగాల్సి ఉంది. గ్రామ పంచాయితీల సర్పంచ్‌ల కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఎంపిడివోలు, పంచాయితీ అధికారులు అధికారులు తయారు చేసిన ఓటర్ల జాబితాను గ్రామ పంచాయితీల్లో ప్రచురించారు.



8వ పేజీలో...

## రఘునాధపాలెం మండలంలో పలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 24 ప్రభాత వార్త

గ్రామాలలో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

# పదవిలో కొనసాగే హక్కు.. అమిత్‌షాకు లేదు

**రాజ్యాంగంపై ప్రమాణం చేసి.. ఆ రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేయడం దారుణం**

**రాజ్యాంగాన్ని బలహీనపరిచేందుకు బిజెపి కుట్ర చేస్తోంది**

**డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

కేంద్ర హోం మంత్రిగా అమిత్ షా పదవిలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయారని రాష్ట్ర డిప్యూ టీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ అంబేద్కర్‌ను ఉద్దేశించి అమీషా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖమ్మంలో జరిగిన భారీ ర్యాలీలో భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



16 లో..

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి



9వ పేజీలో...

## యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం డిసెంబర్ 24, ప్రభాత వార్త: వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్‌సీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# అనుకున్నది ఒక్కటి అయింది ఒక్కటి

(మొదటి పేజీ తరువాయి..)

అలాగే 7వ తేది నుంచి 23వ తేది వరకు ఎంపిడివోలు తమ అభ్యంతరాలను 19తేదిలోగా పరిశీలించాలని తెలిపింది. పంచాయితీలు వారీగా వార్డులు వారిగా ఓటర్లను జాబితా తయారుచేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. అలాగే ఓటర్ల ఫోటోతో కూడిన జాబితాను తయారు చేయాలని కూడా ఉన్నతాధికారులు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా రిజర్వేషన్ల అంశంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం పదేండ్లు ఇచ్చిన రిజర్వేషన్ల విధానాన్ని చట్ట సవరణ వల్ల తొలగించడం దీంతో గ్రామపంచాయితీలు, మండల, జిల్లాపరిషత్‌లలో రిజర్వేషన్లు తారుమారు కానున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు మారవని నేపథ్యంలో పోటీ చేసేందుకు ఎప్పటి నుంచో రంగం సిద్దం చేసుకున్న ఆశావాహుల్లో రిజర్వేషన్లు మారుతుండటంతో అయోమయంలో పడుతున్నారు. ఈ సారైనా పదేండ్ల రిజర్వేషన్ ఉంది కనుకు పోటీ పడి ఆయా స్థానాలపై మళ్లీ గెలవచ్చు అనే అనుకునే వారికి నోట్లో వెలకాయపడ్డట్లయింది. అంతేకాక మళ్లీ ఐదేండ్లు తమే ఉంటున్నందున అభివృద్ధి పనులు చూపించాలనే ఆలోచనతో గ్రామాల్లో విపరీతంగా అప్పులు తెచ్చి ఖర్చు పెట్టి రోడ్లు, డ్రైనేజి, సిమెంట్‌రోడ్లు, చిన్న బ్రిడ్జిలు వంటివి కట్టారు. ఆ డబ్బులు తిరిగి రాలేదు. సర్పంచ్‌లు తిరిగి తామే ఎన్నికవుతున్నందున ఎట్లాగో రికవరి అవుతాయనే ఆలోచనతో ప్రభుత్వ నిర్ణయం మాజీ సర్పంచ్‌లకు కంటిమీద కునుకు పడటం లేదు. గ్రామాల్లో ప్రభుత్వం పైసలు ఇవ్వకపోయినా అప్పులు తెచ్చి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పుడు మా పరిస్థితి ఏంటి అని లబోదిబోమంటున్నారు. దాంతో పాటు ఎంపిటిసి, ఎంపిపి, జెడ్పిటిసి, చైర్మన్లతో పాటు మున్సిపల్ వార్డులు, మున్సిపల్ చైర్మన్ పదవుల్లో సైతం రిజర్వేషన్లు మారనున్నాయి. దీంతో తాము పోటీ చేయదల్చుకున్న స్థానాలు ఎక్కడో తెలియక ఇప్పటికే కొన్ని స్థానాలు మీద ఖర్చు పెట్టి ఉన్న వాళ్లు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా ప్రతి మండలంలో కనీసం 5గురు ఎంపిటిసిలు ఉండాలనే సవరణ చేసింది. జనాభా ప్రాతిపదికన ఎంపిటిసిలు నిర్ణయించడంతో ముగ్గురు, నలుగురు ఉండటంతో కనీసం 5గురు వరకు అన్నా 5గురు ఎంపిటిసిలు ఉండే విధంగా నిబంధనలు పొందుపర్చారు. దీంతో తక్కువ ఎంపిటిసి మండలాల్లో వీళ్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. దీంతో పాటు నిధుల దుర్వినియోగానికి పాల్పడితే కలెక్టర్ నేరుగా సర్పంచ్ సస్పెండ్ చేసేవారు.

అటు తర్వాత ఉప సర్పంచ్ సర్పంచ్‌లు భారీగా నిధులు సేకరించినప్పుడు అవినీతికి పాల్పడితే అతన్ని తొలగించే అధికారం కలెక్టర్‌కు ఉండేది కాదు. ప్రస్తుతం దీనిపై ఉపసర్పంచ్ తొలగించే అధికారం కూడా ప్రభుత్వం కలెక్టర్‌కు కల్పించింది. దీంతో ప్రస్తుతం సర్పంచ్‌లుగా పనిచేస్తున్న వాళ్లు ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, తిరిగి తమ ప్రాంతంలోనే పోటి చేసుకోవచ్చని సంబరపడి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టుకున్న వారికి పాలుపోవడం లేదు.

## ఏసుప్రభు జీవితం అందరికీ ఆదర్శం

-క్రాంతి విద్యాలయం కరస్పాండెంట్ సమత శ్రీనివాస్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల క్రాంతి విద్యాలయంలో ముందస్తు ప్రీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ ... మాట్లాడుతూ యేసుప్రభు చూపిన ప్రేమ, దయ, కరుణను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దైవచింతనతో ఇతరులకు చేయూతనివ్వడమే ఏసుక్రీస్తు బోధనల పరమార్థం అని తెలియజేశారు. వేడుకలలో ప్రీ ప్రైమరీ చిన్నారులు శాంటా క్లాస్, దేవదూతల వంటి వివిధ వేషధారణలతో అలరించారు. పాఠశాల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ఐ.హేమ శిల్ప, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు వారు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లోక రక్షకుడు క్రీస్తు జన్మదినం

(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంగా క్రిస్మస్ పండుగను క్రైస్తవులు బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. క్రిస్‌మస్‌కు చాలా రోజుల ముందే ఖమ్మం నగరంలో క్రిస్‌మస్ పండుగ సందడి ప్రారంభమైంది. ఈ పండుగకు క్రైస్తవులు తమ ఇళ్ళను, చర్చీలను చక్కగా అలంకరిస్తారు. వెదురు బద్దలతో రంగు కాగితాలతో, ఒక పెద్ద నక్షత్రాన్ని తయారు చేసి ఇంటి కప్పు మీద ఎత్తుగా పెడతారు. రాత్రి వేళ దీపాలంకరణతో ఇళ్ళు, చర్చీలు అందంగా తీర్చిదిద్దారు.ప్రతి ఇంట్లోను ఒక క్రిస్‌మస్ చెట్టును ఏర్పాటు చేస్తారు. ఇది ఈ పండుగ ప్రత్యేకత ఈ చెట్టును రంగు కాగితాలతోను, కాగితపు నక్షత్రాలతోను చిరుగంటలతోను చిన్న చిన్న గాజు గోళాలతోను అలంకరిస్తారు. మరోక విశేషం ఉంది. క్రిస్‌మస్ క్రిందటి రాత్రి శాంతాక్లాజ్ ఆకాశం నుండి ధృవపు జింకలు లాగే తన బండిలో వచ్చి పిల్లలకు బహుమతులు ఇచ్చి వెళ్తాడని నమ్ముతారు. అందుకోసం పిల్లలు తమ మేజోళ్ళను వేలాడదీసి ఉంచుతారు. శాంతాక్లాజ్ వాటిలో బహుమతులను పెట్టి వెళ్తాడు. క్రిస్‌మస్ రోజున బంధువుల ఇళ్ళకు మిత్రుల ఇళ్ళకు వెళ్ళి ప్రేమాభిమానాలతో క్రిస్‌మస్ శుభాకాంక్షలు చెబుతారు. క్రిస్‌మస్ సంవత్సరానికి ఒక రోజున వస్తుంది కాబట్టి అది వచ్చేటప్పుడు ప్రేమాభిమానాలను సుఖ సంతోషాలను చాటుతుంది. క్రిస్మస్‌కు ముందుగా జిల్లా వ్యాప్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్న విషయం పాఠకులకు తెలిసిందే.

యేసు జన్మించి ఇప్పటికి రెండు వేల సంవత్సరాలు దాటిపోయినా ఆయనను కరుణ మూర్తిగా, దయామూర్తిగా నిత్యం ప్రార్ధనలు చేస్తున్నారు భక్తజనులు. రెండు వేల సంవత్సరాల క్రిందట రోమా సామ్రాజ్యాన్ని ఆగస్టస్ సీజర్ అనే చక్రవర్తి పరిపాలిస్తున్నాడు. ఆయన తన రాజ్యంలో ఎంత మంది ప్రజలు ఉన్నారో లెక్క వేయించాలనుకున్నాడు.అందుకు వీలుగా ప్రజలందరు ఎవరి స్వగ్రామాలకు వాళ్ళు డిసెంబర్ 25తేదిలోగా వెళ్ళాని అజ్ఞాపించారు. అప్పుడు నజరేతు అనే పట్టణంలో మేరరీ,జోసఫ్ అనేవాళ్ళు నివసిస్తున్నారు. మేరీకి జోసెఫ్‌కు పెళ్ళికుదిరింది. ఇదిలా ఉండగా ఒక రోజున మేరీకి గాబ్రియల్ అనే దేవదూత కనపడి ఓ మేరీ నీవు దేవుని వలన అనుగ్రహం పొందావు నీవు కన్యగానే గర్భవతివి అవుతావు. నీవు ఒక కుమారుని కంటావు. అతనికి యేసు అని పేరు పెట్టు అతడు దేవుని కుమారుడు తన్ను నమ్మిన ప్రజలందరిని వాళ్ళ పాపాల నుండి రక్షిస్తాడు అని చెప్పాడు. జోసఫ్ న్యాయవంతుడు భక్తుడు కనుక మేరీని ప్రేమతో ఆదరించాడు. జోసఫ్ స్వగ్రామం బెత్లేహం అందుచేత వాళ్ళు రాజాజ్ఞను అనుసరించి బెత్లేహముకు బయలుదేరారు. తీరా వాళ్ళు బెత్లేహము చేరుకునే సరికి వాళ్ళకక్కడ ఉండటానికి వసతి దొరకలేదు. చివరకు ఒక సత్రపు యాజమాని తన పశువుల పాకలో ఉండనిచ్చాడు. అక్కడే మేరీ ఒక శిశువును ప్రసవించింది. ఆ రాత్రి ఆ ఊరికి ప్రక్కనున్న పొలాల్లో కొందరు పశువుల కాపరులు తమ గొర్రెల మందలను కాపలా కాస్తున్నారు. అప్పుడు ఒక దేవదూత ఆకాశం నుంచి వారి ముందుకు దిగి వచ్చాడు.ఆ దూత చుట్టూ ఉన్న వెలుగుకు గొర్రెల కాపరులు భయపడ్డారు.దేవదూత వాళ్ళతో భయపడకండి ఇదిగో మీకొక సంతోషకరమైన శుభవార్త ఇవ్వాళ బెత్లేహములోని ఒక పశువుల పాకలో, లోక రక్షకుడు పుట్టాడు. ఆయన అందరికీ ప్రభువు ఒక పసికందు పొత్తిగుడ్డలో చుట్టబడి, పశువుల తొట్టిలో పండుకొని ఉంటాడు. ఇదే మీకు అనవాలుఅతడే లోకరక్షకుడు అని చెప్పాడు. దేవదూత ఇలా చెబుతుండగా పొలమంతా ఆకాశం నుండి దిగివచ్చిన దేవదూతలతో నిండి పోయింది. వాళ్ళంతా దేవునికి స్తుతీ గీతాలు పాడి మాయమైనారు. గొర్రెల కాపరులు హుటా హుటిన వెళ్ళి దేవదూత చెప్పిన పశువుల పాకను చేరుకున్నారు. అక్కడ పశువుల తొట్టిలో పడుకొని ఉన్న శిశువును, మేరీ,జోసఫ్‌లను చూశారు. వారు తాము చూచింది. దేవదూత తమకు చెప్పింది అందరికి తెలియజేశారు. అలా రెండు వేల సంవత్సరాల క్రిందట డిసెంబరు 24వ తేది అర్ధరాత్రి యేసు క్రీస్తు జన్మించాడు. అందుచేత ఆ మరునాడు అంటే డిసెంబరు 25వ తేది క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు పవిత్రంగా జరుపుతారు.క్రిస్మస్ వేడుకలను ఆనందంగా జరుపుకొవడం అనవాయితీ.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

-టోకెన్ సమ్మె నోటీసును పంచాయతీ ఈవోకు అందజేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఎంతోకాలంగా పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు కార్మికులందరూ ఒక తాటిపైకి వచ్చి ఉద్యమానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జే రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న టోకెన్ సమ్మె నోటీసును పట్టణ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావుకు అందించారు. ఈ సందర్భంగా ఏ.జె.రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, మల్టి పర్పస్ విధానం రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకు గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. అనేక సార్లు సమస్యలను పరిష్కరించాలని పదే పదే వినతి పత్రాలు ఇచ్చినా,దశల వారీగా ఆందోళనలు చేసినా ప్రభుత్వ పెద్దలు స్పందించలేదని ఆరోపించారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో లో కార్మికులకు రూ.18 వేలు ఇస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని,మల్టి పర్పస్ విధానం రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి విస్మరిచారని దుయ్యపట్టారు. ఈ సందర్భంగా ఈ నెల 27,28 తేదీలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె కు రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ పిలుపునిచ్చారని అన్నారు.టోకెన్ సమ్మె తోనైనా ప్రభుత్వం స్పందించాలని,లేని యెడల జనవరి 5 వ తేదీ తర్వాత నిరవధిక సమ్మెకు దిగుతామని తెలియజేశారు. ఈ మేరకు టోకెన్ సమ్మె నోటీసు ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కి అందజేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు పట్టణ కన్వీనర్ యం.బీ నర్సా రెడ్డి,ఉపాధ్యక్షులు బండారు శరత్ బాబు,గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు కాపుల రవి,చెన్నకేశవలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య నేటి విద్యార్థులకు అవసరం

విద్యార్థులను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచండి

తల్లిదండ్రులు పిల్లలకు ప్రత్యేక సమయం కేటాయించాలి :

ప్రిన్సిపాల్ జి చిన్నా

బూర్గంపహడ్ ప్రభాతవార్త

క్రమశిక్షణతో కూడిన విద్య నేటి విద్యార్థులకు అవసరమని ప్రిన్సిపాల్ జి చిన్నా అన్నారు. బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రిన్సిపాల్ జి చిన్నా అధ్యక్షతన మనము ,మన పిల్లల చదువులు, విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం మంగళవారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల కొరకు ప్రత్యేక సమయం కేటాయించాలని అన్నారు. అలాగే క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని తెలిపారు. విద్యార్థులు ఇంటిదగ్గర ప్రత్యేకంగా చదివించే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు. సెల్ఫోన్ కు దూరంగా ఉంచాలని సూచించారు. తల్లిదండ్రులు వారానికి ఒక్కసారి కళాశాలకు వచ్చి, విద్యార్థుల పురోగతి రిపోర్టులును ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ఇంటిదగ్గర తరచూ ఫోన్ మాట్లాడుతున్న,ఫోన్ చూస్తున్నట్లయితే, ఎవరితో మాట్లాడుతున్నారు గమనించాలని తెలిపారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివినట్లు అయితే సాధించలేనిది ఏమీ ఉండదని ప్రతి విద్యార్థి క్రమశిక్షణ తో ప్రతిరోజు చదివినట్లయితే ఉన్నత శిఖరాలకు అధిరోహించవచ్చునని విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు. సీనియర్ అద్యాపకులు సిహెచ్ నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులకు మీరు ఇవ్వాల్సినది సంపద కాదని,సంపద కంటే ముఖ్యమైనది విద్యా అని,తమ పిల్లలు చెడు మార్గం వైపు నడిచే వారి సహవాసం చెయ్యకుండా ఉండేటట్లు చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉంటుందని తెలిపారు.సీనియర్ అద్యాపకులు కొండ ముకుందం , ఎన్సిసి కోఆర్డినేటర్ ,అధ్యాపకులు జి శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి దగ్గర రోజుకు,ఒక గంట చదివించినట్లయితే వారికి గంట చదువు చదివేటట్లు వారికి అలవాటు అయితేరోజు నుంచి ఆ విద్యార్థి రోజుకు నాలుగు గంటలు చదువుతారని తెలియజేశారు. తల్లిదండ్రులకు ముఖ్య మైనది వారి యొక్క భవిష్యత్, వారి గురించి సమయం కేటాయించి, తమ పిల్లలను సక్రమంగా నడుచు కొనే విధంగా చూడాల్సిన భాధ్యత తల్లిదండ్రులు పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆధ్యాపక బృందం , సత్యేంద్ర కుమార్, పి వి ఎస్ ఎన్ మూర్తి ,పద్మావతి ,రేష్మ ,నరేష్, శివ, జరీనా ,సాహితీ ,లక్ష్మి దీపిక, నాగ దివ్య , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

సారపాక, ప్రభాతవార్త :

గత సంవత్సర కాలంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి అనేక సార్లు సమస్యలను పరిష్కరించాలని పడే పడే వినతి పత్రాలు ఇచ్చినా,దశల వారీగా ఆందోళనలు చేసినా పట్టించుకోలేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.జే.రమేష్ అన్నారు. దీనితో ఈ నెల 27,28 తేదీలలో రెండు రోజుల పాటు టోకెన్ సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చారని, టోకెన్ సమ్మె తోనైనా ప్రభుత్వం స్పందించాలని,లేని యెడల జనవరి 5 వ తేదీ తర్వాత నిరవధిక సమ్మెకి వెళ్తామని పేర్కొన్నారు. కావున టోకెన్ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన సమ్మె నోటీసుకు పంచాయతీ కార్యదర్శికు అందజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు,గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు సురేష్,యాకుబ్,వెంకన్న, రోషమ్మ , సునీత, జన్మియా,రాధ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాల ప్రాంగణంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఏంజిల్స్, శాంతాక్లాజ్ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. క్రీస్తు జనన ఇతి వృత్తానిర్న డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీష్, సీఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేష్, సౌజన్య, ఫాతిమా, పాస్టర్ ఆడమ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకప్ టోర్నమెంట్‌లో 'శ్రీవిద్య' విద్యార్థుల ప్రతిభ



లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:

ఈ నెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో శ్రీవిద్య విద్యాలయం విద్యార్థులు పతకాలు సాధించారు. వేరు వేరు విబాగాల్లో మొత్తం 12 పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్ డబుల్‌లో బంగారు పతకం, బ్యాడ్మింటన్ సింగిల్‌లో సిల్విర్ మెడల్, బ్యాడ్మింటన్ మిక్సుడ్ డబుల్స్‌లో బ్రాంజ్ మెడల్, జుడో సింగిల్స్‌లో బంగారు పతకం, స్క్వాష్ సింగిల్స్‌లో బంగారు పతకం, సైక్లింగ్ రోడ్‌లో గోల్డ్ మెడల్, సైక్లింగ్ ట్రాక్‌లో సిల్వర్ మెడల్, స్కూలింగ ఎయిర్ రిఫ్లీలో గోల్డ్ మెడల్, స్విమ్మింగ్‌లో మూడు బంగారు పతకాలను పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి నోయల్ విన్‌సెంట్ సాధించారు.



8వ తరగతి విద్యార్థిని భావన కార్తీక బ్యాడ్మింటన్‌లో సిల్వర్, స్క్వాష్ రన్నింగ్‌లో బంగారు, సైక్లింగ్‌లో సిల్వర్, జుడోలో బంగారు పతకాలు సాధించారు. వీరిని విద్యాసంస్థల సీఈవో చైతన్య కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపాల్ వందనపు స్వప్న, విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాల్‌రెడ్డి, కో ఆర్డినేటర్ జీఎస్ కుమార్‌లు పాల్గొన్నారు. మంచి పత్రిభ కనపర్చిన విద్యార్థులను జిల్లా కలెక్టర్, ఎస్పీలు పత్ర్యేకంగా అభినందించారని వారు పేర్కొన్నారు.,

## చోరీకి గురైన బైక్ - పోలీసులకు ఫిర్యాదు

పాల్వంచ క్రైం, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:

రాత్రి ఇంటిముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు తస్కరించారు. సంఘటన మండల పరిధి సోములగూడెం క్రాస్ రోడ్ వద్ద సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సోముల గూడెంకు చెందిన కాపుల మహేష్ పెయింటర్ గా పనిచేస్తూ.. సోముల గూడెం క్రాస్ రోడ్ వద్ద అద్దెకుంటూ కుటుంబంతో జీవిస్తున్నాడు. సోమవారం రాత్రి ఇంటి ముందు తన ద్విచక్ర వాహనం ( పల్సర్ ) పార్కు చేశాడు. తెల్లారి చూసేసరికి ద్విచక్ర వాహనం కనిపించలేదు. మంగళవారం గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## శత వసంతాల సిపిఐ ని ఆదరించండి



.వేంసూర్,డిసెంబర్ 24 ప్రభాతవార్త.

వేంసూరు మండలంలో పార్టీ విస్తరణ లక్ష్యంలో భాగంగా సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా వసంతాల ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కోరారు.గ్రామ గ్రామాన సిపిఐ జెండాను ఎగరేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని,వేంసూరు మండలంలో విస్తరణ లక్ష్యంగా అనేక పోరాటాలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ వివరించారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తేదీ కాన్పూర్లో ఏర్పడిందని,ఈ దేశంలో అనేక కార్మిక,కర్షక ఉద్యమాలకు నాయకత్వం వహించి,ఈ దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని నిర్ణయించి పోరాడిన పార్టీ సిపిఐ అని,ముఖ్యంగా తెలంగాణలో రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి దున్నే వాడికే భూమి కావాలని నినాదంతో పోరాడి 4500 మంది అమరుల త్యాగాలతో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన పార్టీ సిపిఐ అని, బ్యాంకుల జాతీయ కరణ కోసం,మహిళలకు ఓటు హక్కు కోసం,భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని,సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో విస్తరించి అనేక ప్రజా సంఘాలు నిర్మించి విస్తరణ లక్ష్యంగా అనేక గ్రామాల్లో పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా వేంసూరు మండలంలో ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఎగరవేసి పార్టీ విస్తరణ కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నట్లు రానున్న కాలంలో ప్రభుత్వ భూములు పేదలకు పెంచాలని ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నినాదంతో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు.

## ప్రభుత్వాలు మారుతున్నా, సంవత్సరాలు గడుస్తున్నా మాకు ఎదురు చూపులు తప్పవా





పెనుబల్లి డిసెంబర్ 24ప్రభాతవార్త

:ప్రభుత్వాలు మారినా, సంవత్సరాలు గడిచిన మా తలరాతలు మారవా అని ఫింఛన్ల కోసం ఎదురు చూస్తున్న అనాధలు అభాగ్యులు వాపోతున్నారు. గత ప్రభత్వం ఫింఛన్లు మంజూరు చెయ్యటం లో శ్రద్ద చూపక ఎంతో మందికి ఫించన్ లు తీసుకునే అర్హత ఉన్న వారికి సైతం ఫింఛన్లు రాలేదు. గంపెడు ఆశతో ప్రభుత్వాలు మారితే అన్న మన బాధలు తీరుతాయి, పింఛన్లు వస్తాయి అని ఆశ పడిన అభాగ్యులకు ఈ ప్రభుత్వం కూడా నిరాశనే మిగిలిచింది అని భాధపడుతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సదరం శిబిరాలకు వెళ్లి వికలాంగుల ఫింఛన్లు పొందేందుకు అర్హత పొంది సంవత్సరాలు గడిచిన ఫింఛన్లు మాత్రం రావడంలేదు. వీరిలో కొందరు మరణించారు, మరికొందరికి వారికి ఇచ్చినదివ్యాంగుల అర్హత సర్టిఫికెట్ సమయం కూడా పూర్తి అయిన వారు మరికొందరు. ఇలా ప్రతి గ్రామం లోను ఎంతో మంది వృద్దులు,వితంతవులు, వికలాంగులు ఫించన్ లు కోసం నెల నెలా ఎదురు చూడడం రాకపోవడం తో నిరాశచెందడం వారి వంతు అవుతుంది. అనేక గ్రామాల్లో ఫింఛన్లు కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఉదాహరణ కు మండల పరిధిలోని కొంగల. మోహన్ రావు దీనగాథను చూద్దాం.

ఇతనికి సంవత్సరం నెలలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి రెండు కాళ్ళు రెండు చేతులు పడిపోయి, నోటి మాట పోయింది. అప్పటి వరకు రెక్కాడితే కానీ డొక్క ఆడని పరిస్థితి లో ఉన్న ఆ కుటుంబం ఇంటికి పెద్ద దిక్కుఅ యిన మోహనరావు మంచం ఎక్కడంతో వైద్యం కొరకు గ్రామస్థుల సహకారం తో, నిమ్స్ లో వైద్యం చేయించుకొని ప్రాణాలు అయితే కాపాడుకోగలిగారు కాని, మోహన్ రావు మంచానికే పరిమితమవడం తో కుటుంబ పరిస్థితి ఆగమ్యగోచరం గా మారింది. భార్య తన కష్టం తోనే తన ఇద్దరి చిన్న పిల్లలను చదివించుకుంటూ, నానా నరకయాతన అనుభవిస్తూ కుటుంబాన్ని గడుపుకోస్తుంది. కుటుంబం గడవటం కోసం రేయిపగలు కూడా పని చేసిన ఆ కుటుంబానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇలా ప్రతి గ్రామం లో ఒక ఒక కుటుంబానిది ఒక ఒక దీనగాథ. ప్రభుత్వం ఇకనైనా అర్హత ఉన్న వితంతు, వికలాంగ, వృద్దాప్య, ఫింఛన్లు మంజూరు చేసి మా కుటుంబాలని ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

## నేరాలు-దారుణాలు

## క్రీస్తు బోధనలు అనుసరణీయం..

### నియోజకప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి, డిసెంబర్ 24 (ప్రభాతవార్త) :



నేడు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పాలేరు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సోషల్‌మీడియా వేదికగా కందాళ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలనుద్దేశించి దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన రోజు ఎంతో సంతోషకరమైన దినం అని, యావత్ ప్రపంచం పండుగ జరుపుకునే ఏకైక రోజుగా అభివర్ణించారు. క్రిస్మస్ అనేది ఒక పండుగ కాదని, సన్మార్గానికి ప్రతీక అని తెలిపారు. నాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయులపట్ల కరుణ, ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం కలిగి ఉండాలని ఏసుప్రభువు బోధించారని గుర్తుచేశారు. పండుగ ప్రతిఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## పాస్టర్స్ కు క్రిస్మస్ బట్టలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సత్తుపల్లి డిసెంబర్ 24 ప్రభాత్ వా ర్త

క్రిస్టమస్ పర్వదినం పండగ సందర్భంగా సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అలవాలా కరుణాకర్ మరియు హోప్ మినిస్ట్రీస్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సుమారు 50 మంది ఫాస్టర్సకు శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో హోప్ మినిస్ట్రీస్ సంస్థ కమిటీ, విదిది సభ్యులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు నరుకుల్లా అప్పారావు ఎండి కమలపాషా మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సింగరేణిలో పాస్టర్స్ కు పంపిణీ: క్రిస్మస్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి కాలనీలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అలవాల కరుణాకర్ ఆధ్వర్యంలో హోప్ మినిస్ట్రీస్ సేవా సంస్థ చే మంగళవారం దాదాపు 50 మంది పాస్టర్స్ కు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయ్ కుమార్ చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేయడం జరిగింది. బుధవారం లోక రక్షకుడు ఏసుక్రీస్తు పుట్టినరోజును క్రైస్తవ సోదర సోదరీమణులు సుఖసంతోషాలతో ఉండి ఆనందంగా ఈ పండగ జరుపుకోవాలని డాక్టర్ దయానంద క్రైస్తవ సోదరి సోదరులను లకు ప్రత్యేక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్లనరసింహారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగొల్ల కృష్ణయ్య నరుకుల్లాఅప్పారావు ఎండి కమల్ పాషా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:

రాత్రి సయంలో రేగళ్లలో ఆగి ఉన్న డీసీఎం వ్యాన్ ను ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందినట్లు తెలుస్తోంది. వెంటనే సదరు వ్యక్తిని ఖమ్మం హాస్పిటల్‌కు తరలించగా మృతి చెందినట్లు సమాచారం. మృతుడు లాలు తండకు చెందిన భూక్య సురేష్ (36)గా గుర్తించారు. రేగళ్ల నుంచి ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వైపు వస్తుండగా రేగళ్ల అటవీ మార్గం మధ్యలో అగి ఉన్న లారీని ఢీకొన్నాడు. చికిత్స కోసం కొత్తగూడెం అటు నుంచి ఖమ్మం తరలించగా అక్కడ మృతిచెందాడు.




## సరిహద్దు గ్రామాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై ఉక్కుపాదం

**-ఇరు రాష్ట్రాల అధికారుల సమన్వయంతో గ్రామాలలో దాడులు**

**-180 లీటర్ల నాటుసారా స్వాధీనం, 18,500ల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**



*భద్రాచలం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఆదేశానుసారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ జీ.గణేష్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ శివారు ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ పరిధిలోని గుండువారిగూడెం, పిచ్చుకలపాడు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ అధికారుల సమన్వయంతో సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి నాటుసారా విక్రయాలపై మంగళవారం ఉక్కుపాదం మోపారు. ఈ దాడులలో 180 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకుని, 18,500ల లీటర్ల నాటుసారాయి తయారీకు ఉపయోగించే బెల్లం పానకంను ధ్వంసం చేశారు. ఈ రెండు గ్రామాల ప్రజలకు నాటుసారాయి తయారీకు గాని, విక్రమాలకు గాని, రవాణాకు గాని పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.మధు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా (టీజీ) అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పీ.కరంచంద్, రంపచోడవరం (ఏపీ) అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పీ.నాగరాహూల్, భద్రాచలం(టీజీ) ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో రహీమున్నీసాభేగం, ఎక్సైజ్ శాఖకు చెందిన ఖమ్మం(టీజీ) ఇన్స్‌పెక్టర్ రమేష్, అనకాపల్లి (ఏపీ) ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, రంపచోడవరం (ఏపీ)ఇన్స్‌పెక్టర్ ఇంద్రజిత్, చింతూర్ (ఏపీ) ఇన్స్‌పెక్టర్ వై.స్వామి,ఇన్స్‌పెక్టర్ భాను సత్యనారాయణ మణుగూరు(టీజీ) ఇన్స్‌పెక్టర్ కిషోర్, కొత్తగూడెం(టీజీ) ఇన్స్‌పెక్టర్ కే.గౌతమ్, ఎటపాక (ఏపీ) మండల ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు పార్థసారథి, దుమ్ముగూడెం (టీజీ) మండల ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు గణేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్, టెన్త్ అడ్మిషన్స్ ప్రత్యేక గడువు పెంపు

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 24,ప్రభాతవార్త: .*

202425 విద్య సంవత్సరానికి ఓపెన్ 10వ తరగతి ఇంటర్మీడియట్ అడ్మిషన్లు పొందుటకు డిసెంబర్ 30వ తేదీ ఆఖరి తేదీ అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్య, అసిస్టెంట్ కోఆర్డినేటర్ నాగేశ్వరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు . ఓపెన్ లో చేరుటకు ఎటువంటి విద్యార్హత లేకపోయినా 14 సంవత్సరాలు నిండి, పుట్టిన తేది దృకరణ పత్రంతో పదోవ తరగతి ప్రవేశం పొందవచ్చని, కేవలం 5సబ్జెక్ట్స్ తో ఒకే సంవత్సరంలో ఇంటర్ 6 నెలల గడువులోపు పూర్తి చేయవచ్చు అని తెలిపారు, రెగ్యులర్ ఇంటర్, టెన్త్ కి ఓపెన్ స్కూల్ ఇచ్చే సర్టిఫికెట్స్ కి ఎటువంటి తేడా లేదు రెండు సమానం అని ఈ సంద్భంగా తెలిపారు, ఓపెన్ ఇంటర్ తో పాటు జేఈ మెయిన్ ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు, ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తుల చేసుకోవచ్చు అని ఇదే ఆఖరి అవకాశం వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు ..అడ్మిషన్ పొందిన వారికి ఉచిత పాఠ్య పుస్తకాలు సెలవు దినాలలో తరగతులు నిర్వచబడును అని తెలియజేశారు ఒక సారి అడ్మిషన్ పొందినవారు అర్హులని పేర్కొన్నారు. 5 సంవత్సరాలు వరకు పరీక్షలు రాసుకోవటానికి అర్హత కల్గి ఉంటారని అని తెలిపారు, అదే విధంగా రెగ్యులర్ ఇంటర్ లో ఫెయిల్ అయినవారు టి ఓ సి ద్వారా కేవలం మూడు సబ్జెక్ట్స్ తో ఓపెన్ ఇంటర్ పూర్తి చేయవచ్చు అని తెలిపారు, గతం లో ఎవరైనా ఓపెన్ ఇంటర్ చదివేందుకు పది పాస్ చదివి ఫెయిల్ అయిన వారు 10 సంవత్సరాలు అయిన రీ అడ్మిషన్ పొంది గతలో ఫెయిల్ అయిన సబ్జెక్ట్స్ మాత్రమే వ్రాసుకొని పాస్ అయ్యే అవకాశం కలదని తెలియజేశారు . పూర్తి వివరాలకు తెలుగు అధ్యాపకులు అసిస్టెంట్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు , ఫోన్ నెం 9701916240 సంప్రదించాలని కోరారు

# భక్తులు మెచ్చేలా ముక్కోటి ఉత్సవాల ఏర్పాట్లు

**-రెవెన్యూ, పోలీసు శాఖ పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలి**

**-ఆదివాసీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలి**

**-గోదావరి పరిసర ప్రాంతాల్లో తాతాల్కిక గుడిసెలను వేయాలి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ముక్కోటి వైకుంఠ ద్వార దర్శనం, తెప్పోత్సవం కనులారా వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా, భక్తులు మెచ్చేలా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ముందుగా స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం జరిగే ప్రదేశాలను ఆయన పరిశీలించి స్వామివారి వైకుంఠ ద్వార దర్శనం వీక్షించడానికి వచ్చే



ప్రముఖులకు,వీఐపీలకు, వీవీఐపీలకు, భక్తులకు అందరికీ కనపడేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. వైకుంఠ ద్వార దర్శనం ద్వారా స్వామివారి దర్శనం కాగానే స్వామిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులకు తొక్కిసలాట కాకుండా రెవెన్యూ పోలీస్ శాఖ వారు పగడ్బందీ బందోబస్తు చేయాలని అన్నారు. అనంతరం తెప్పోత్సవం జరుగు ప్రదేశాలను పరిశీలించి ఈ సంవత్సరం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఈ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, ఆదివాసి గిరిజనులకు సంబంధించిన కల్చర్, వంటకాలు సంస్క ృతి సాంప్రదాయాలు తెలియజేసే విధంగా ప్రత్యేకంగా స్టాల్స్, కల్చర్‌కి సంబంధించిన స్టేజి ఏర్పాటు చేసి ఈ నెల 31 డిసెంబర్ నుండి గిరిజనుల కళా ప్రదర్శనలు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ అధికారులకు ఆదేశించారు. స్వామివారి తెప్పోత్సవం జరిగే రోజు భక్తులకు మరియు ప్రముఖులకు ఇబ్బందులు కలగకుండా వేరువేరుగా భారీ కేడింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. గోదావరి కరకట్ట ప్రదేశంలో ఏర్పాటు చేసే ప్రత్యేక స్టాల్స్ లో ఆదివాసి కళలకు సంబంధించిన క్రాఫ్ట్స్, ఆదివాసి వంటకాలు, ప్రతిరోజు ఆదివాసులకు సంబంధించిన ట్రైబల్ కల్చర్ ప్రోగ్రాములు వివిధ పాఠశాలల విద్యార్థుల చేత చేయించడం జరుగుతుందని, ఈ జిల్లా యొక్క ఆదివాసి గిరిజనుల సంస్క ృతి సాంప్రదాయాలు ప్రపంచమంతటికి వ్యాపించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా వస్తున్నందున వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించడానికి గోదావరి పరిసరాలలో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో ట్రైబల్ గ్రామాలలోని పాతకాలపు గుడిసెలు తాత్కాలిక ఏర్పాటుచేసి టూరిస్టులకు సౌకర్యంగా ఉండేలా వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆదివాసి వంటకాలు వారు రుచిచూచేలా ఏర్పాటులు చేయాలని ఆర్డీవో, ఐకెపి ఏపీఎంకు సూచించారు. స్వామివారి తెప్పోత్సవం వీక్షించడానికి వచ్చే భక్తులు మీ పిల్లలను ఇష్టానుసారంగా వదిలేయకుండా దగ్గర ఉండి పిల్లలకు చూపించి మంచి జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా అధికారులు సూచించిన విధంగా స్వామివారి తెప్పోత్సవం కార్యక్రమం వీక్షించి సంతోషంగా ఇండ్లకు వెళ్లాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మనువాదుల గుండెల్లో తుపాకీ తూటా పెరియార్

**-డా.భాను ప్రసాద్**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

పట్టణంలోని బి.ఆర్ అంబేద్కర్ హాస్పిటల్ నందు మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సాంఘిక విప్లవ నేత పెరియార్ రామస్వామి 51వ వర్ధంతి సందర్భంగా పెరియార్ చిత్రపటానికి ఘననివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డా.భాను ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ ప్రజలకు స్త్రీ లకు గౌరవం లేకుండా కులం, మతం పేరుతో ఏళ్ల



నుంచి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన వ్యక్తి పెరియార్ రామస్వామి కొనియాడారు. ప్రతీ ఒక్కరు పెరియార్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు మేకల లత, ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, కార్యదర్శి కొప్పుల నాగమణి,కోట ప్రశాంతి, రమణమ్మ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, కొప్పుల తిరుపతి, భద్రాచలం పట్టణ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు,కొవ్వాల రవి, మేడ్చెర్ల లక్ష్మణ్, అంబోజి రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులను ఆకర్షించేలా ... ఆదివాసీల సంస్కృతి ఉట్టిపడేలా

**-స్టాల్స్‌ను త్వరితగతిన ఏర్పాటు చేయండి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఇతర రాష్ట్రాల నుండి సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనానికి వచ్చే భక్తులకు ఈ జిల్లాలోని మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు వారి కల్చర్ కు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రపంచమంతట విస్తరింప చేయడానికి ట్రైబల్ మ్యూజియంలో సాంస్కృతికి సంబంధించిన కళాఖండాలు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న ఖాళీగా ఉన్న భవనాలను వెదరు క్రాఫ్ట్ సంబంధించిన వస్తువులు అమ్మకాలు



జరుపుకోవడానికి ఏర్పాట్లు చేయాలని, మ్యూజియం ప్రాంగణంలో నిర్మాణం చేపట్టే పాతకాలపు ఇండ్లలో భక్తులు సెదతీరి ఆదివాసి వంటకాలు సేవించేలా వెదురుతో తయారుచేసిన సోఫాలు కుర్చీలు అమర్చాలని అన్నారు. ప్రతి స్టాల్ లో ట్రైబల్ కు సంబంధించిన ప్రొడక్ట్స్ మాత్రమే ఉండాలని అలాగే పాత కాలం గిరిజనులు సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు సంబంధించిన తృణధాన్యాలు, ఔషధ గుణాలకు సంబంధించిన పదార్థాలు స్టాల్స్ లో ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు నేరుగా వచ్చి ఆదివాసి గిరిజనులకు సంబంధించిన క్రాఫ్ట్స్ కొనుగోలు చేసి మ్యూజియంను సందర్శించి బొజ్జిగుప్ప నారాయణపేట గ్రామాలను సందర్శించి రాత్రి అక్కడ బస చేసి ట్రైబల్ కల్చర్ వీక్షించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు ఇక్కడ కల్చర్ను చూసి మైమరిచిపోయేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. దేవస్థానము మరియు గోదావరి కరకట్టల ప్రదేశం నుండి ఐటీడీఏ ట్రైబల్ మ్యూజియం బొజ్జిగుప్ప గ్రామాలకు భక్తులు వెళ్లే విధంగా సూచిక బోర్డులను ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. జనవరి 2 నుండి భక్తులకు ఆదివాసీలకు సంబంధించిన కల్చర్ అందుబాటులోకి తీసుకువచ్చి అందరూ వీక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. మ్యూజియం సర్వ సుందరంగా తీర్చిదిద్దడానికి జరుగుతున్న ఏర్పాట్లు సంబంధిత అధికారులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, ఐటిడిఏ ఏవో సున్నం రాంబాబు, ఏసీఎంఓ రమణయ్య, ఏ టి డి ఓ అశోక్ కుమార్, తాసిల్దార్ శ్రీనివాస్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడియం హరికృష్ణ, ఈవో గ్రామపంచాయతీ శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, ఐకెపి ఏపీఎంలు జగదీష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పెనగడప గ్రామంలో పర్యటించిన సింగరేణి సీఎండీ







రుద్రంపూర్, ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియాలోని పెనగడప గ్రామంలో పర్యటించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం మంగళవారం పర్యటించారు. కొత్తగూడెం ఏరియాలోని పెనగడప గ్రామమును సింగరేణి ప్రభావిత గ్రామంలో గుర్తించి రెమిడీయేషన్ ప్లాన్ అండ్ నేచురల్ కమ్యూనిటీ రిసోర్స్ అగ్మెంటేషన్ ప్లాన్, సీఎస్ఆర్ ఫండ్స్‌తో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. సింగరేణి సంస్థ ద్వారా జరిగిన మరియు జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను (ప్రభుత్వ పాఠశాల సివిల్ మరమ్మత్తు పనులు, ఫర్నిచర్, సిసి రోడ్లు మరియు రోడ్డు సైడ్ కాలువలు, రహదారుల వెంబడి సోలార్ లైట్లు, ఆర్.ఓ వాటర్ ప్లాంట్స్, చెత్త తీసుకొనుటకు వాహనాలను మరియు వివిధ హరితహారం ద్వారా మొక్కలు నాటిన పనులు) సంబంధిత అధికారులతో వెళ్లి సమీక్షించడం జరిగింది. ఈ అభివృద్ధి పనుల గురించి వెనగడప గ్రామ పంచాయతీరాజ్, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులతో ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాలను అభివృద్ధి పరచడంలో ఎప్పుడు ముందుంటుందని అలాగే పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా ముఖ్య బాధ్యతగా భావించి వివిధ రకాల మొక్కలను, ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. తదుపరి పెనగడపలోని పార్క్ ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇతర ప్రజా ప్రతినిధులు సింగరేణి అందిస్తున్న సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు అందుకు వారు సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలకు సంతృప్తి చెందుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్), డైరెక్టర్ (పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం (సిడిఎన్) ఎస్.కే. సుభాని, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, జీకేఓసి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ వి.మధుకర్, ఐటీ మేనేజర్ కే.శేషశ్రీ, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా పెనగడప గ్రామ పంచాయతీ రాజ్ కార్యదర్శి ధరావత్ హనుమంతు, స్కూల్ హెడ్ మాస్టర్ చంద్రశేఖర్, అంబేద్కర్ నగర్ మాజీ సర్పంచ్ జగదాంబ, ఉప సర్పంచ్ సంతోష్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**


## లకావత్ గిరిబాబుకు మాతృవియోగం





జూలూరుపాడు, డిసెంబర్ 24 - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరి బాబుకు మాతృవియోగం జరిగింది గిరిబాబు తల్లి లకావత్ లక్ష్మీ(68) మంగళవారం ఉదయం మృతి చెందారు. మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ దంపతులు, మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్‌లు గిరిబాబు ఇంటికి వచ్చి లక్ష్మీ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గిరిబాబును కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. లక్ష్మీ మృతి చెందారని సమాచారంతో వివిధ రాజకీయ పార్టీల నాయకులు భౌతికయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానిభూతిని తెలియజేశారు సంతాపం తెలియజేసిన వారిలో సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్ మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు వేల్పుల నరసింహారావు నర్వినేని పుల్లారావు, నున్న కృష్ణయ్య, మల్లెల నాగేశ్వరరావు, అమ్రూ నాయక్, రామ్ శెట్టి నాగేశ్వరరావు, పలువురు పాత్రికేయ మిత్రులు తదితరులు ఉన్నారు

## వినియోగదారులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలి
## - డబ్ల్యూసీఆర్‌పీ పూదరి శ్యాంకుమార్



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 24 - ప్రభాతవార్త: వస్తువు కొనేటప్పుడు కచ్చితంగా ఎక్స్పైరీ డేట్, క్వాలిటీ, క్వాంటిటినీ చెక్ చేసుకోవాలి వియోదరారులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రెటరీ పూదరి శ్యామ్ కుమార్ అన్నారు. డబ్ల్యూసిఆర్‌పి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. వినియోగదారులు ఏ వస్తువు కొన్నా తప్పనిసరిగా బిల్లు కానీ కొన్న రసీదు కానీ తీసుకోవాలని, వస్తువు కొనేటప్పుడు కచ్చితంగా ఎక్స్పైరీ డేట్, క్వాలిటీ, క్వాంటిటినీ చెక్ చేసుకోవాలని, వియోదరారులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, వినియోగదారులకు ఎలాంటి న్యాయ సలహాలు కావాలన్నా తమను సంప్రదించాలని వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రెటరీ పూదరి శ్యామ్ కుమార్ అన్నారు. డబ్ల్యూ డబ్ల్యూ సి ఆర్ పి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం లక్ష్మీదేవిపల్లిలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముందుగా వినియోగదారులకు జాతీయ వినియోగదారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ వైస్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ సభ్యులు ఇమామ్, సందెబోయిన సంపత్ కుమార్, జలగం చంద్రకళ, నాజియా, స్వాతి, బాలు నాయక్, ఆబిద్ భాయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణపై ప్రజలకు అవగాహన డిఎఫ్ఓ ఎఫ్ డి ఓ





అళ్లపల్లి డిసెంబర్ 24 ప్రభాతవార్త జిల్లాలో అతి మారుమూల మండలంలో అడివిరామారం గ్రామంలో అడవుల సంరక్షణకై డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ ఎఫ్ డి ఓ కోటేశ్వరరావు మంగళవారం నాలుగు రేంజర్ల అటవీ సంరక్షణ పరిధిలో ఆదివాసి గిరిజనులతో అడవుల గురించి గురించి అవగాహన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అడవి మనది మన అందరిదీ ఈ అడవిని కాపాడే బాధ్యత మనందరిపై ఆధారపడి ఉన్నది గుండాల నుండి అడవిరామారం వరకు అడవి బాటలోనే అటవీ లోని కాలినడన నడుచుకుంటూ అడవిని పరిశీలించామని ఈ అటవీ ప్రాంతం లో నివసించే ప్రజలు చాలా ఆరోగ్యకరంగా ఉంటారని స్వచ్ఛమైన గాలి ఉండడం వలన మంచి ఆరోగ్యకరంగా ఉంటారని అడవిని జాగ్రత్తగా కాపాడుకోవాలని అడవిలో వన్యప్రాణులను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని అడవుల నరికి పోడు భూములుగా మార్చకూడదని ఉన్న అటువంటి భూములను వ్యవసాయం చేసుకోవాలని ఇంకా అడవులను నరికితే చట్టరీత్య చర్యలు ఉంటాయని అవి కాపాడుకునే బాధ్యత మీ మీదనే ఆధారపడి ఉంటుందని వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు రేంజ్ ల ఎఫ్ ఆర్ వో లు సెక్షన్ అధికారులు బీట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కారు బైక్ ఢీ - ఇరువురికి గాయాలు



జూలూరుపాడు, డిసెంబర్ 24 - ప్రభాతవార్త: మండల పరిధిలోని పడమటి నరసాపురం డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో కారు ద్విచక్ర వాహనం ఢీకొని ఇరువురికి గాయాలయ్యాయి ఖమ్మం వైపు నుండి కొత్తగూడెం వైపు వెళుతున్న కారు డబల్ బెడ్రూమ్ ఇళ్ల సమీపంలో కొత్తగూడెం వైపు నుండి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఒకదాని ఒకటి ఢీకొన్నాయి ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఆదిత్య, నిరోచ్ లు ఇద్దరు ఎగిరి రోడ్డుపై పడటంతో ఇద్దరికీ కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి గాయాలైన వారిని చికిత్స కోసం 108 వాహనంలో కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు

## కాంట్రాక్ట్ కార్మికులను పస్తులు ఉంచి ... పండగ ఎలా జరుపుతారు...?





కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 24 - ప్రభాతవార్త: సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని దానికి నిరసనగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలియజేస్తూ సింగరేణి డే రోజున ప్రకాశం స్టేడియం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ ఆందోళన సింగరేణి ఎస్అండ్‌పిసి, పోలీసులు, సిఐటియూ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కొద్దిసేపు సింగరేణి ఉత్సవాలలో గందరగోళం నెలకొంది సింగరేణి డే సందర్భంగా కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించి వారికి రావలసిన న్యాయమైన హక్కులు వేతనాలు సంక్షేమ పథకాలు ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా సింగరేణి సీ అండ్ ఎం డి ప్రకటన చేయాలని నినాదాలు చేశారు. సిఐటి ఆందోళనలకు దిగివచ్చిన సింగరేణి అధికారులు సీఎంఎండి చర్చలకు పిలవడం జరిగింది. అనంతరం సింగరేణి సిఎన్ఎండి బలరాంకు వినతి పత్రం అందజేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. సందర్భంగా ఈ విషయాలపై సీఎన్ఎండి బలరాం నాయక్ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే జిఎం లతో, సంబధిత సింగరేణి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మీ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న , కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు భూక్యరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## - క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కోనేరు చిన్ని



కొత్తగూడెం, డిసెంబర్ 24 - ప్రభాతవార్త: జిల్లా ప్రజలకు, క్రైస్తవ సోదరులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. క్రీస్తు ఈ లోకాన్ని రక్షించేందుకు జన్మించిన రోజుగా క్రైస్తవ సోదరులు జరుపుకుంటారని, రాత్రి నుంచే ప్రత్యేక ప్రార్ధనలు చేయడం జరుగుతుందని, ఏసుక్రీస్తు జిల్లా ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఉంచాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సూపర్వైజర్‌పై సీఎండీకి ఫిర్యాదు



రుద్రంపూర్, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:
సింగరేణి కొత్తగూడెం ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ సూపర్వైజర్ సుంకరి శ్రీనివాసులు పై సింగరేణి సీఎండి బలరాం నాయక్‌కు దళిత సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని దళిత, గిరిజన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్‌ను ప్రతినిత్యం డ్యూటీలో కించపరుస్తూ, అవమానిస్తూ, హేళన చేస్తూ ప్రవర్తిస్తున్న అగ్రకుల వర్గ సెక్యూరిటీ సూపర్వైజర్ సుంకరి. శ్రీనివాస్‌ను విధుల నుండి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



ములకలపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:
మండల కేంద్రం ములకలపల్లిలో గల రైతువేదికలో మంగళవారం జరిగిన సెమీక్రిస్మస్ వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసిన ఎమ్మెల్యే క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాడికి సేవ చేయాలని గత 9 సంవత్సరాలుగా ప్రజల్లో ఉంటూ ప్రతీ పేదవాడికి వైద్య సేవలు అందే విధంగా తనవంతు కృషిచేశానన్నారు. అందరి దీవెనలతో ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం నాకు నేడు లభించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం నుండి మంజూరైన రూ.32వేల చెక్కును మండల పాస్టర్ల సంఘానికి అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జారెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఒ రేవతి, వ్యవసాయ అధికారి అరుణ్‌బాబు, ఆర్ఐలు భద్రు, సత్యవతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటిసి బత్తుల అంజి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంపల రవితేజ, నాయకులు కారం సుధీర్, గాదె తిరుపతిరెడ్డి, నాగళ్ళ వెంకటేశ్వర్లు, శనగపాటి రవి, మడకం శ్రీను, సాయిరాం, సురభి రాజేష్, సుమిత్, వలకం వెంకటేష్, మడకం నర్సింహారావు, సునీత, తులసి, పాస్టర్లు, సువార్తికులు తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

చండ్రుగొండ డ|ప్రభాతవార్త
మండలంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం చండ్రుగొండ రైతు వేదికలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని క్రైస్తవ సోదరులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏసుక్రీస్తు ప్రపంచ శాంతిని కోరుకున్నారని వారి శాంతి మార్గంలోనే నేడు అందరూ కులాలు వేరైనా మతాలు వేరైనా సోదర భావంతో ముందుకెళ్తున్న గొప్ప దేశం భారతదేశం అన్నారు. ఇలాంటి దేశంలో పుట్టడం మనందరికీ గొప్ప వరం అన్నారు. అలాగే తనను గెలిపించేందుకు క్రైస్తవులు కూడా ఎనలేని కృషి చేశారన్నారు. తన పట్ల కాంగ్రెస్ పార్టీ పట్ల మీకున్న అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు. క్రైస్తవులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ 32 వేల రూపాయల చెక్కును మండలాల పాస్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, దిశ కమిటీ సభ్యులు బొర్రా సురేష్, సంకా శంకర్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, గాదె శివప్రసాద్, ఉప్పతల ఏడుకొండలు, వివిధ చర్చిల ఫాదర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికే రేవంత్ రెడ్డి పెద్ద పీట



పాల్వంచ టౌన్, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:
రైతు సంక్షేమానికే రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం జిల్లా పరిధిలోని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కొత్వాల సందర్శించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యం లోని తేమశాతాన్ని, తూకం, తూర్పారపట్టే విధానాలను పరిశీలించారు. తుఫాన్ దృష్ట్యా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు చేశారు. మార్కెట్ యార్డు చైర్మన్ వెన్నెపూసల సీతారాములు తోపాటు పాలక వర్గం సభ్యులతో మాట్లాడారు. నేలకొండపల్లి మార్కెట్ యార్డు ను సందర్శించిన కొత్వాల ను ఎ. ఎం. సి చైర్మన్ వెన్నెపూసల సీతారాములు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెలకొండపల్లి ఎ. ఎం. సి చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, కార్యదర్శి ఎన్. నాగేశ్వరి, డీసీఎంఎస్ డైరెక్టర్ మైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగుబంటి శ్రీనివాసరావు, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె. సందీప్, రాంచంద్రాపురం సొసైటీ చైర్మన్ గుడవెల్లి రాంబ్రహ్మం, బోదులబండ సొసైటీ చైర్మన్ అనంత కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో ఘనంగా భవానీదీక్షాపరుల ఇరుముడి





పాల్వంచ టౌన్, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:
పాల్వంచ మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానంలో భవానీదీక్షా పరుల ఇరుముడి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలోని 50 మంది భవానీ దీక్షాపరులు ఈ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాస్, రమేష్‌లచే భవానీ దీక్షావరులకు, 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## గ్రామంలో ఉన్న ఇండ్లకు ఇంటి నెంబర్లను మంజూరు చేయండి



చండ్రుగొండ డ|ప్రభాతవార్త
ఇంటి నెంబర్లు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందటం లేదు పేసా గ్రామసభలో అధికారులను కోరిన గ్రామస్తులు చండ్రుగొండ డ|ప్రభాతవార్త ఎన్నో ఏండ్ల క్రితం గ్రామంలో ఇండ్లు కట్టుకొని అందులోనే నివాసం ఉంటున్నామని అయినా కూడా తమకు ఇప్పటివరకు ఇంటి నెంబర్లను కేటాయించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. తమకు ఇప్పటికైనా ఇంటి నెంబర్లు కేటాయించాలని గ్రామ సభ సాక్షిగా అధికారులను మండల ప్రజలు వేడుకున్నారు. పేసా చట్టం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చండ్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బయ్యారపు అశోక్ ఆధ్వర్యంలో పేస గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభ ప్రారంభానికి ముందు సోమవారం మృతి చెందిన చండ్రుగొండ మాజీ పదో వార్డు సభ్యుడు నల్గొండ నాగులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో అధికారులు మాట్లాడుతూ.. ఏజెన్సీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలనే లక్ష్యంతో పేసా చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే విధంగా పేసా చట్టాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామంలో కట్టిన ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో తీవ్ర ఎదుర్కొంటున్నామన్నారు. ఇంటి నెంబర్ లేకపోవడంతో కరెంటు మీటర్లు, ప్రభుత్వ పథకాలు, పొందలేకపోతున్నామన్నారు. తమకు ఇంటి నెంబర్లు కేటాయించడం ద్వారా ప్రతి సంవత్సరం పంచాయతీకి వచ్చే ఇంటి పన్నుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## గ్రామసభలో గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్...

- పాండురంగాపురం తండాలో పేసా గ్రామ సభ...



పాల్వంచ టౌన్, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:
పాల్వంచ మండలం పాండురంగాపురం తండా గ్రామపంచాయతీలో పెసా చట్ట గ్రామసభ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కాళి ఆధ్వర్యంలో జరిగింది, ఈ కార్యక్రమంకు అతిథిగా హాజరైన రమేష్ రాథోడ్ మాట్లాడుతూ... చట్టాలు ఎన్ని ఉన్నా అమలు చేసే అధికారి సక్రమంగా అమలు జరిపినప్పుడే అ చట్టానికి ఉన్నా లక్ష్యం నెరవేరుతుంది అని, బడుగుల కోసం, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన 5వ షెడ్యూల్ ఏరియా లో పంచాయతీలు (షెడ్యూల్ ప్రాంతాలకు పొడిగింపు చట్టం1996 (పెసా యాక్ట్ )అమలులో వచ్చిన చట్టం, చేసిన చట్టాలను అవగాహనా చేసుకోవాలని, వాటి కోసం ఇలాంటి గ్రామసభ ద్వారా అవగాహనా చేసుకోవాలని కోరారు.,గ్రామ సభ తీర్మానం, గిరిజన ఆచారాలు, సంప్రదాయం, చట్టాలు కాపాడుకుందాం అనీ, పిల్లలను ఉన్నత చదువు వైపు వెళ్లేలా చొరవ చూపాలని కోరారు,ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కాళి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ప్రతి ప్రోగ్రామ్ మీ ముందుకు తీసుకొని వస్తానని, అలాగే అన్నీ చట్టాల పట్లా కనీస అవగాహనా కల్గి ఉండాలని కోరారు, ఈ కార్యక్రమం లో బానోతు మంగ్య, గుగులోత్ కిషన్ రాజేంద్రప్రసాద్, గ్రామపంచాయతీ పెసా మొబిలైజర్ ఇస్లావత్ లాలు తదితరులు పాల్గొన్నారు,,

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల

పాల్వంచ టౌన్, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మంభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలోని క్రిస్టియన్ సోదరులకు రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి వచ్చిన ఆర్‌సీఎం చర్చి ఫాదర్ విజయరావు, చర్చి నిర్వాహకులు ఆయనకు క్రిస్టమస్ గిఫ్ట్ ఇచ్చారు. అనంతరం కొత్వాల ఆరోగ్యమాత చర్చికి వెళ్లి ఫాదర్ విజయరావు ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారికి కొత్వాల క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్‌సీఎం చర్చి సిస్టర్ మరియా, నిర్వాహకులు చిన్నప్ప, గుర్రం రవి, బొజ్జ రమేష్, శి ప్రకాష్, జాబి, థామస్, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులను కాపాడాలి...
## - అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్




*కొత్తగూడెం, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:*

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ మాట్లాడుతూ... వినియోగదారుల హక్కులు కాపాడటానికి 1986వ సంవత్సరంలో అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ చట్టాన్ని 2019లో మార్పులు చేసి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంగా రూపొందించారన్నారు. వినియోగదారులు రాయితీలు, ఉచిత ప్రకటనలను ఆన్లైన్లో చూసి మోసపోవద్దు అన్నారు. ఇలాంటి మోసాలను హ్యాకర్లు గుర్తించి దోచేస్తారని, పాస్వర్డ్లను సులువుగా పెట్టుకోవద్దని, ఓటీపీలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. కొనుగోలు చేసిన వస్తువు తయారీ, చిరునామా, గడువు తేదీ మరియు కస్టమర్ కేర్ నెంబర్ ను సరి చూసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. డిజిటల్ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ మరియు మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు విత్తనాలు, మందులు కొనేటప్పుడు బోగస్ కంపెనీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మోసానికి గురైతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చు అని తెలిపారు. వినియోగదారులు తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలు లో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతలు పరికరాలకు సకాలంలో ముద్ర వేయించుకొని లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా రెస్టారెంట్లను తనిఖీ చేయాలని ఆదేశించారు.వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరపరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, మరియు వాలంటరీ ఆర్గనైజర్స్ జూలూరి రఘు రామాచారి, తెలంగాణ కన్జ్యూమర్ సెయింట్ ఇన్ఫర్మేషన్ రైట్స్ అవేర్నెస్ ఫోరం గుగులోతు బాలు, కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మహమ్మద్ రియాజ్ మరియు తెలంగాణ కన్స్యూమర్ ఫోరం కొత్తగూడెం సభ్యులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు



*కామేపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు మాలపోలు గోపికృష్ణ,మరికొందరు ఆ పార్టీకి రాజీనామా చేసి శాసన సభ్యులు కోరం కనకయ్య సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఎమ్మెల్యే ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది. పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.రాబోయే స్దానిక ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయ రెడబోతు గోపిరెడ్డి, మల్లిబాబు యాదవ్, ధనియాకుల హన్మంతరావు, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, నాగండ్ల వెంకటేశ్వరరావు, మల్లెల వసంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, దండుగుల నాగయ్య, ఇల్లందు మార్కెట్ డైరెక్టర్లు మాలలోత్ బావ్సింగ్,గుగులోత్ గబ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయండి.

*బోనకల్: ప్రభాతవార్త,,*



ఈ నెల 26 న ఖమ్మంలో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. మండలంలోని మోటమర్రి సీపీఐ శాఖ సమావేశం మంగళవారం శాఖ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా తోటరామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ దేశంలో 100 సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందని, స్వాతంత్రం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమందిప్రాణ త్యాగాలు చేసిన వీర చరిత్ర గలది భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలియజేశారు. దేశ స్వాతంత్రం కొరకు ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు తాడిత పీడిత జనావళి కొరకు వేలాది మంది ప్రాణాలను కోల్పోయిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. మహోజ్వల చరిత్ర కలిగిన భారత్ ను కాపాడుకోవడంలో అహర్నిశలు కృషి చేస్తున్న భారత కమ్యూనిస్ట్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇవ్వవలసిందిగా కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించి 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరంలోకి అడుగుపెడుతున్నదని, ఈ సందర్భంగా ఖమ్మంలో సంబుర సభను నిర్వహిస్తుందని పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సానుభూతిపరులు పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సీపీఐ నాయకులు వంగాల కృష్ణ, మందా కృష్ణారావు, మరీదు శ్రీను, బుర్రి రామకృష్ణ తదిరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



*ముదిగొండ ప్రభాతవార్త డిసెంబర్ 24.*

మంగళవారం ముదిగొండ మండల పరిధిలోని గంధసిరి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు మండల పశు వైద్యాధికారి అశోక్ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో 35 గేదెలకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి ఉచితంగా లవణ మిశ్రమాలు మరియు మందులు ఉచితముగా ఇచ్చామని ఈ శిబిరంలో వి.వి.కే.పురం పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు పశువులకు చికిత్స నిర్వహించారు రైతులం దరూ కూడా సరైన సమయంలో ఎదలో గుర్తించి కృత్రిమ గర్భదార న చేయించుకోవాలని కోరారు. మేలైన పశుగ్రాశాలను వాడుకొని అధిక పాల ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గోపా లమిత్ర సూపర్వైజర్ శంకరయ్య పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కామేపల్లిలో క్రిస్మస్‌కు ముస్తాబు అయిన చర్చిలు

*కామేపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:*

లోకరక్షకుడైన ఏసుక్రీస్తు జన్మదినోత్సవ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహలతో బుధవారం నిర్వహించేందుకు కామేపల్లి మండల వ్యాప_ంగా వివిధ చర్చిలను క్రైస్తవులు అని_ రంగాలలో ముస్తాబుచేసి విద్యుత్‌వెలుగులతో ముంచెత్తారు. గ్రామాలలో పండుగ వాతావరణంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.క్రీసు_ జననం కోసం క్రైస్తవ సోదరులు ఆశగా ఎదురుచూస్తూ ఆతృతతో మంగళవారం నుంచే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.క్రైస్తవ సోదరులు తమ నివాసగృహాలపై,చర్చిలలో నక్షత్రాలను ఏర్పాటు చేసి రోజంతా ప్రార్దనలు నిర్వహించారు.ప్రధానంగా కామేపల్లి ఆర్‌సిఎం చర్చి,పరిశుద్ధ పౌలు దేవాలయం,గోపాలపురం నిరీక్షణ ప్రార్ధనా మందిరం,కల్వరి గ్రేస్ మినిస్ట్రీస్, కొత్తలింగాల బాల యేసు దేవాలయం,ఊటుకూరు, పండితాపురం, ముచ్చర్ల, తాళ్లగూడెం, జోగ్గూడెం, పొన్నెకల్లు,మద్దులపల్లి, సాతాని గూడెంలలో చర్చిలను అందంగా ముస్తాబుచేయడంతో అందరీ_ ఆకట్టుకున్నాయి.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు



*బోనకల్. ప్రభాతవార్త,,*

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ చంద్ర గారు రైతులకు వివరించారు. తల్లి రెక్కల పురుగులు లేత మొక్కలపై పెట్టిన గుడ్లు పగిలి లద్దె పురుగులుగా మారి, గుంపులుగా ఆకుల మీద పత్రహరితాన్ని గోకి తింటూ రంధ్రాలు చేస్తాయి. ఈ రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయి. మొక్కజొన్న పంటను యాసంగిలో నవంబర్ నెలలో విత్తుకుంటే మంచిది, ఆలస్యంగా విత్తుకుంటే పంటలో పురుగు ఉధృతి అధికంగా ఉంటుంది. అంతర పంట లేదా కంచె పంటగా నేపియర్ గడ్డిని వేసుకుంటే ఉధృతి తగ్గుతుంది. విత్తనం విత్తిన వారం రోజులకు ఎకరా పొలంలో 810 లింగాకర్షక బుట్టలు అమర్చి, పురుగు ఉధృతి గమనించాలి. వేపనూనె(1500 పిపిఎమ్) 5 మి.లీ. లీటరు నీటికి చొప్పున పిచికారీ చేస్తే తొలి దశలో తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చు. అదే విధంగా పురుగు నివారణకు విషపు ఎర తయారీకి 10 కిలోల తవుడుకు 2 కిలోల బెల్లం కలిపి రాత్రంతా పులియబెట్టి, ఉదయం వేళ 500 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 300 గ్రా. థయోడికార్బ్ మందును కలిపి ఉండలుగా చేసి పొలంలో చల్లాలి. తొలి దశలో పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 20 ఇ.సి. 2.5 మి.లీ/ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నపుడు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.జి 80 గ్రా. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. విత్తనం విత్తిన 4045 రోజుల దశలో స్పైనోసాడ్ 45 ఎస్.సి. 60 మి.లీ. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి అని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మరీదు త్రివేణి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోమన్ క్యాథలిక్ చర్చ్ శంకుస్థాపన మహోత్సవం

*బోనకల్. ప్రభాతవార్త,*

,మండలం పరిధిలో లక్ష్మీపురం గ్రామంలోని రోమన్ క్యాథలిక్ చర్చ్ వారు నిర్మించే శంకుస్థాపన లో, ముందుగా గ్రామములో ఉన్న కార్మెల్ మాత పుణ్యక్షేత్రంలో కార్మెల్ మాత కు పూలమాలవేసి, అనంతరం ఏర్పాటు చేసిన స్థలంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఖమ్మం పీఠాధిపతులు మహా ఘన సగిలి ప్రకాష్, బిషప్ తండ్రిచే అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. బిషప్ తండ్రి మాట్లాడుతూ, నా మందిరము సకల జాతులకు ప్రార్ధన మందిరముగా ఉంటుందని యేసు పలికిన మాటలను గుర్తు చేస్తూ, ప్రతి క్రైస్తవులు భక్తిశ్రద్ధలతోనే ప్రేమ అనురాగాలతోనే ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ ఉన్నదానిలోని పేదలకు పంచాలని ఈ క్రిస్మస్ పండుగ ప్రతి క్రైస్తవునికి కొత్త జీవితాన్ని వెలుగును నింపాలని ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో విచారణ గురువులు మలమటి ఏసురత్నం. బిషప్ సెక్రెటరీ టి, విజయ్. గురువులు, కన్య స్త్రీలు. గ్రామ పెద్దలు, కిలారు వెంకటేశ్వరరావు, రామకోటయ్య, పత్తి రాధాకృష్ణ, రమేష్, కిలారు మల్లికార్జున రావు, బిపి నాయక్, మర్రి రామారావు, ఇరుగు దేవస్వామి, ఇరుగు రాజు, కృష్ణ.నాగరాజు, రమేష్, శివకృష్ణ, కిరణ్, శాంతయ్య, ఏసు, సీతారాములు, శ్రీను,సంఘ పెద్దలు, పాల్గొన్నారు.



# రఘునాధపాలెం మండలంలో పలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 24 ప్రభాత వార్త*

గ్రామాలలో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, రఘునాధపాలెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులతో చేపట్టిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా దొనబండ గ్రామంలో 58 లక్షలతో చేపట్టిన (18) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈర్లపూడి గ్రామంలో మంత్రికి గ్రామస్తులు మంగళహారతితో స్వాగతం పలికగా, మంత్రి గ్రామంలో నిధులు ఒక కోటి ఎనిమిది లక్షలతో చేపట్టిన (33) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొర్లబోడు తండాలో 16 లక్షలతో చేపట్టిన (3) అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అటవీ భూములలో ప్రజలకు ఉపాధి లభించేలా, అటవీ భూమిలో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామంలో స్మశాన వాటిక కోసం అవసరమైన భూమి తహసిల్దార్ తో సమన్వయం చేసుకొని గుర్తించాలని మంత్రి ఎఫ్.ఆర్.ఓ కు సూచించారు. అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ఒక అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్, అందులోనే గ్రంథాలయం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దీనికి అవసరమైన స్థలం ఎంపిక, నిధులు మొదలగు వివరాలు అందించాలని అన్నారు. కొర్లబోడు తండా గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని, గ్రామంలో అంగన్వాడి భవనానికి, లింకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలనిఅన్నారు. పంచాయతీ భవనానికి పైప్ లైన్ వేసి త్రాగునీటి సరఫరా వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,.. గ్రామ పంచాయతీ లకు ఉన్న అవసరాలను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీల దగ్గర అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళిక చేసుకుంటూ అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, ఒకే రోజు అన్ని పనులు ప్రారంభించడం సాధ్యం కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసీల్దార్ విల్సన్, అటవీ, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి,గుత్త వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ నాయకులు వి హనుమంతరావు, భూక్యా లాలు, మాజీ ఎంపిటిసి భీమ, మంగళ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చిన్నయ్య నాయక్, మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అధికారులకు రివార్డులు బహుకరణ,,

## ,హత్య కేసులో ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు,, శిక్షలు పడేలా పకడ్బందీ వ్యూహ చర్యలు,, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడి,,

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

పక్కా వ్యూహం ,పగడ్బందీ చర్యలు, హత్య కేసును చేదించారు, ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష, మరో నిందితుడికి ఐదు సంవత్సరాలు శిక్ష, వెరసి కీలక దర్యాప్తులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులకు రివార్డుల ప్రకటించారు, ఖమ్మం నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం ఈ మేరకు ప్రకటించిన వివరాలను వెల్లడించారు, 2019 సెప్టెంబర్ 10న రాజకీయ వివాదాలు కారణంగా ఓ వ్యక్తి పథకం ప్రకారం హత్య చేశారని పేర్కొన్నారు, పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మలకుంటలో జరిగిన హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదీ రూ 10వేల జరిమానా విధించినట్లు తెలిపారు, మరో నిందితుడికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష రూ 5వేలు జరిమానా విధిస్తూ సత్తుపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును వివరించారు జిల్లా ఆరో అదరపు న్యాయమూర్తి ఎం శ్రీనివాస్ సాక్షాలను పరిశీలించిన అనంతరం తీర్పును వెలువరించినట్లు కమిషనర్ చెప్పారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు ముత్తు లింగయ్య , రవికుమార్, కరుణాకర్, ఎస్సై లు వెంకటేష్ , నాగరాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్ భాష, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ గిరి, హోంగార్డు సురేష్ బాబు లను కమిషనర్ సునీల్ దత్ అభినందించారు



# శ్రీముత్యాలమ్మవారి దేవాలయానికి వెండి గరగ అందజేత

## -రూ.2లక్షల విలువ చేసే రెండు కేజీల గరగను అందించిన అమ్మవారి భక్తులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయానికి ఓ కుటుంబం రెండు కేజీల వెండి గరగ (అమ్మవారి ప్రతిరూపం)ను శ్రీముత్యాలమ్మవారి దేవాలయానికి మంగళవారం అందజేశారు. దుమ్ముగూడెం గ్రామ వాస్తవ్యుడు సరెళ్ళ సుందరరామకృష్ణారావు, కరెళ్ల రాజరాజేశ్వరిల జ్ఞాపకార్ధం వారి కుటుంబసభ్యులు నట్ల సుమతి, నాయుడు, హేమ, మూటుపల్లి నీలిమ, కరెళ్ళ పూర్ణిమ, మూటుపల్లి భానుశ్వేతలు మంగళవారం రెండు కేజీల బరువు గల, సుమారు రూ.2లక్షలు విలువ చేసే వెండి గరగను దేవస్థానం చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, పలువురు గ్రామపెద్దల సమక్షంలో అందజేశారు.



శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర 03,02,2025 నుంచి 11,02,2025 తేదీ వరకు 9 రోజుల పాటు నిర్వహించేందుకు దేవాలయ కమిటీ, గ్రామస్తులు భక్తుల సహకారంతో దేవాలయంలోని జాతర పనులను ముమ్మర పరిచారు. అమ్మవారి జాతర విజయవంతం చేయుటకు భక్తులు సహాయ సహాకారాలు అందించాలని ఆలయ కమిటీ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. అలాగే దేవాలయానికి వెండి గరగ అందజేసిన, మంచినీటి సౌకర్యం కల్పించిన అమ్మవారి భక్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**–భక్తుల కోసం మంచినీటి సౌకర్యానికి విరాళం**

---

దుమ్ముగూడెం ముత్యాలమ్మ వారి దేవాలయానికి వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం కోసం దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి వాస్తవ్యుడు తోటమళ్ళ సంగీతరావు కుటుంబసభ్యులు సుమారు రూ.30వేల ఖర్చుతో మంచినీటి ట్యాంకు, ట్యాప్ సౌకర్యాన్ని కల్పించుట కొరకు దేవాలయానికి రూ.30వేలను మంగళవారం అందించారు.



# నారాయణ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు

## విద్యార్ధులలో నైపుణ్యం వెలికి తీయాలి : ఏజీఎం యోగ రాంకీ

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 24, ప్రభాత వార్త :*

నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు . పిల్లలు ఏంజెల్స్ వేషధారణతో ఆటల పాటలతో క్రీస్తు పుట్టుక గురించి వివరించారు . అలాగే గణత ఎక్స్పో ఆకట్టుకునే మ్యాథ్స్



ప్రాజెక్టులు , గణిత నాటకాలు వేసి చూపరులను ఆకట్టుకునే విధంగా అంతర్జాతీయ రైతుల దినోత్సవం కూడా జరుపుకున్నారు . ఈ సందర్భంగా ఏజీఎం యోగ రాంకీ మాట్లాడుతూ... రైతుల వేషధారణలో రైతుల కష్టాలు తెలిసేలా క్రిస్మస్ , గణిత దినోత్సవం , రైతుల దినోత్సవం , పిల్లల్లో సాంఘిక ప్రతిభ నైపుణ్యాలను పెంచుకునే విధంగా వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీయటమే ప్రధమ లక్ష్యమని అన్నారు . విద్యార్థులు చదువుతోపాటు విభిన్న రంగాలలో తమ ప్రతిభ పాటవాళ్లను చాటి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి , ప్రిన్సిపల్ రేఖ , తల్లిదండ్రులు , ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో క్రిస్మస్ వేడుకలు

## ప్రత్యేక దుస్తుల్లో ఆకట్టుకున్న చిన్నారులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 24, ప్రభాత వార్త :*

నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో క్రిస్మస్ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కటింగ్ అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య







మాట్లాడుతూ.. పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. క్రిస్మస్ విశిష్టతను, జీసస్ జీవిత విశేషాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. క్రిస్మస్ విశిష్టత తెలిసేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మేరి, శాంతా క్లాజ్, షెపర్డ్, వైజ్ మ్యాన్ వేషధారణలో పిల్లల ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు :మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

*ఖమ్మం డిసెంబర్ 24, ప్రభాత వార్త:*

వరద ముంపునుంచి ఖమ్మం ప్రజలకు శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు గాను చేపట్టిన మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో రిటైనింగ్ వాల్ పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్‌సీ అనిల్ కుమార్ తదతరులు పాల్గొన్నారు. ఈసమావేశంలో మంత్రి పొంగులేటి మాటాడుతూ మున్నేరు ముంపు నుంచి ఖమ్మం పట్టణాన్ని కాపాడేందుకు నదికి ఇరువైపులా ఆర్ సిసి కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నామని, ఖమ్మం నగరంలో ముంపునకు అవకాశం లేకుండా సరైన మార్గంలో వరద ప్రవాహాన్ని నడిపించేందుకు సరైన డిజైన్ తో వాల్ నిర్మించాలని అధికారులకు సూచించారు. వాల్ నిర్మాణపనులు మరింత వేగం పెరగాలని , నెలలో రెండు సార్లు స్వయంగా తానే పర్యవేక్షిస్తానని అన్నారు. ఈ వాల్ నిర్మాణానికి అవసరమయ్యే భూ సేకరణను చేపట్టాలని ఇందుకు సంబంధించి రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. వాల్ నిర్మాణానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 1969 నుంచి 2024 సెప్టెంబర్ వరకు వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకొని వాల్ నిర్మించాలని అన్నారు. ఇటు ఖమ్మం అటు పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు సౌకర్యం కల్పించేలా సుమారు 23 కిలోమీటర్ల మేర వాల్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు.



# కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

*ఖమ్మం, డిసెంబర్ 24, ప్రభాత వార్త :*

కామన్ సర్వీస్ సెంటర్ వాహన సేవలను పకడ్బందీగా అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్, ఖమ్మం జిల్లాకు కేటాయించిన సి.ఎస్.సి. వాహనాన్ని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు, వైద్య, విద్య, ఉపాధి, ఈ మొబిలిటీ, గ్రామీణ ఈ స్టోర్, న్యాయ సేవలు, పర్యాటక, వ్యవసాయ సహకారం, ఇతర రంగాలకు సంబంధించిన సేవలు వంటివి ప్రజలకు నేరుగా ఉచితంగా అందించేందుకు వీలు పడుతుందని అన్నారు. దేశంలో ఇప్పటి వరకు స్థానిక పారిశ్రామిక వేత్తలచే 5.5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వీటి ద్వారా స్థానికంగా ఉపాధి అందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఈ సేవలు అందుతున్నాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా అందాలనే ప్రధానమంత్రి ఆశయాన్ని సి.ఎస్.సి. నిజం చేస్తుందని అన్నారు. డిజిటల్ ఇండియా కామన్ సర్వీస్ సెంటర్ ప్రాజెక్టును దేశవ్యాప్తంగా 10 జిల్లాలలోని 4740 గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలు, మౌళిక సదుపాయాలు ఈ గవర్నమెంట్ సర్వీస్ ఇండియా లిమిటెడ్ ద్వారా అమలు చేయడానికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాను దీనికి ఎంపిక చేశారని, ఈ పథకం క్రింద కామన్ సర్వీస్ సెంటర్ ఈ గవర్నెన్స్ లిమిటెడ్ ద్వారా జిపిఎస్ ఉన్న వాహనం ద్వారా ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు చేయడం, కార్యక్రమాల కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ షేక్ ఫయాజ్, ఈ.డి.ఎం. దుర్గా ప్రసాద్, జిల్లా మేనేజర్ పి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తెలిపారు.







# రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో క్రిస్ట్మస్ వేడుకలు

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 24, ప్రభాత వార్త:*

నక్షత్రాల వెలుగులో, దేవదూతల ప్రకాశంలో, పశువుల పాకలో లోకరక్షకుని జననం...యావత్ ప్రపంచానికి శుభదినం, ఆ శుభదిన వేడుకను రెజోనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో చిన్నారుల సమక్షంలో కేక్ కట్‌చేసి క్రిస్ట్మస్ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. క్రిస్ట్మస్ చెట్టుతో, నక్షత్రాల కాంతులతో దేవదూతల వేషధారణలతో చిన్నారులు ప్రాంగణమంత క్రీస్తు జన్మస్థలాన్ని తలపించేలా అలంకరించారు. కొందరు చిన్నారులు క్రిస్ట్మస్ తాత వేషధారణలో బహుమతులను తోటి స్నేహితులకు పంచారు. ప్రపంచ దేశాలకు శాంతి సందేశం ఇచ్చిన క్రీస్తు వేషధారణతో కొందరు చిన్నారులు అలరించారు. ఈ సంధర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ క్రిస్ట్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగని, సర్వమతాల పట్ల అవగాహన కలిగిఉండాలని, శాంతి, క్షమాగుణం, కరుణ వంటి యేసుక్రీస్తు ఇచ్చిన సందేశాలను ప్రతి మనిషి తన జీవితంలో అలవర్చుకోవాలని, శత్రువులను సహితం ప్రేమించాలని విద్యార్థులకు సందేశమిస్తూ, అందరికి క్రిస్ట్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి ,ప్రిన్సిపాల్ , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..

**రెవెన్యూ లోకి పూర్వ వీఆర్వోలను తీసుకోవడం మా అదృష్టం...**

**రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు హర్షం..**

**ఖమ్మంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పై ప్రశంసలు కురిపించిన వీఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు గరికె**

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 24 ప్రభాత వార్త*

గత ప్రభుత్వ పాలనలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో రెండున్నర సంవత్సరాలుగా మానసిక వేదనతో ఆందోళనలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా 5,139 మంది వీఆర్వోల కుటుంబాలకు అండగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విఆర్ఓ లను రెవిన్యూలోకి ఆప్షన్ పద్ధతిలో తీసుకుంటూ నిర్ణయించడం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికి ఉపేంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం లోని టీటీడీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు, పలువురు రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి యావత్ వీఆర్వోల కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు. గత ప్రభుత్వం వీఆర్వోలను రెవెన్యూ శాఖ నుంచి విడదీయడమే కాకుండా గ్రామస్థాయి రెవిన్యూ రద్దుచేసి వీఆర్వోల భవిష్యత్తును అంధకారంలో నెట్టింది అన్నారు. నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ అధికారులు అనేక దఫాలుగా ఆందోళనలు నిరసనలు తెలిపినా గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని అవినీతిపరులుగా గ్రామ రెవెన్యూ అధికారులను చిత్రీకరించి అవమానులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంపై కోటి ఆశలతో ఉన్న వీఆర్వోలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు మిగతా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర సీసీఎల్ఏ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల చైర్మన్, రెవెన్యూ ఎక్స్ పర్ట్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి లచ్చి రెడ్డి, కృషి ఫలితంగా మరియు డిప్యూటీ కలెక్టర్ సంఘం తెలంగాణ తాసిల్దారుల సంఘం కృషి ఫలితంగా గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో సమస్త విఆర్ఓ లకు ఆప్షన్ పద్ధతిలో తీసుకోవడానికి కృషి చేసిన వారికి ప్రతి ఒక్కరికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరఫున గరిక ఉపేంద్రరావు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ చరిత్రలో భారతి చట్టం 2024 ఒక వరం..గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో పాటు ఈ రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతుల భూ సమస్యలు స్థానికంగా వేగవంతంగా న్యాయమైన సమస్యలన్నీ పరిష్కారం చేసే విధంగా చట్టంలో రూపకల్పన చేయటం అట్లాగే ఆప్షన్ విధానం మండల డివిజన్ జిల్లా స్థాయిలలో అవకాశం కల్పించడంతోటే దళిత, గిరిజన, సన్న కారు, చిన్న కారు మధ్యతరగతి, రైతులకు ఎంతో వెసులుబాటును కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గరికె ఉపేంద్ర రావు అన్నారు. రీ డిప్లమ్యేంట్ ద్వారా ఇతర ప్రభుత్వ శాఖల్లోకి బలవంతపు సర్దుబాటు ద్వారా అర్ధరాత్రి వేళ లాటరీ పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగుల సిసిఏ రూల్స్, ఫండమెంటల్ రూల్స్ కు విరుద్ధంగా తీసుకున్న గత ప్రభుత్వ నిర్ణయం వలన వీఆర్ఓ లందరూ పూర్వపు సర్వీసులు పూర్తిగా కోల్పోయారు. పే ప్రొటెక్షన్ కోల్పోయారు, పదోన్నతులు కోల్పోయారు, డి గ్రేట్ చేయబడి అటెండర్లుగా, కామాటిగా, వంట కుక్కు, స్వీపర్లుగా, మహిళా జీపు డ్రైవర్‌గా, వార్డు అధికారిగా ఇలా అవమానింపబడి సమాజంలో మానవ హక్కులు కోల్పోయామని అన్నారు. ఆర్థికంగా మానసికంగా తీవ్ర ఆందోళనలకు గురికావడమే కాకుండా జిసిసి లో పనిచేస్తున్న వారికి నేటికీ నెల వారి వేతనాలు రాక మనోవేదనతో ఆర్థిక భారం తట్టుకోలేక ఇద్దరు విఆర్వోలు అకాల మరణం చెందటం చింతిం చదగిన అంశంగా భావిస్తున్నామని వారు తెలిపారు. గత ప్రభుత్వం నిరంకుశ విధానాల వలన మాకు జరిగిన నష్టాన్ని నేటి ప్రజా ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి గౌరవ రెవెన్యూ మినిస్టర్ గారికి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి అనేక దఫాలుగా సంఘం ఆధ్వర్యంలో మెమొరాండాలు సమర్పించి మా సమస్యల పరిష్కారానికి నివేదించుట మూలంగా మా సమస్యలను సానుకూలంగా తీసుకొని మాకు నేడు గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలోకి రావడానికి ఆప్షన్ పద్ధతి ద్వారా మమ్మల్ని తీసుకోవడం హర్షించదగిన పరిణామం అన్నారు. నేటి ఆప్షన్ లో గత సర్వీస్ యొక్క పరిస్థితిని ప్రమోషన్ విధానాన్ని ఆప్షన్ ఫామ్ లో పొందుపరచలేదనే అంశం అనేది కొంత ఆందోళన కలిగిస్తున్నది. తప్పకుండా నేటి ప్రభుత్వం వీ ఆర్వోల న్యాయమైన గత సర్వీసును పరిగణలోకి తీసుకొని కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని గౌరవ రెవిన్యూ శాఖ మాతృ గారిని కోరారు. విలేకరుల సమావేశంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బంక కృష్ణ, షేక్ జానీ మియా, వజ్జ రామారావు, చర్ల శ్రీనివాస్, ధరావత్ భాస్కర్, కిషోర్, నెల్లూరు లవన్ కుమార్, బంక భాస్కర్, శ్రీ వాణి, మలీశ్వరి, వాంకుడోత్ వెంకన్న, వస్త్రం ధన్నూరి బాలరాజు, చిట్టి మల్ల నాగేశ్వరరావు, చీమల నాగేంద్ర బాబు, వందమంది పూర్వ విఆర్వోలు పాల్గొన్నారు.






# ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది

## 102 అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*ప్రభాతవార్త మణుగూరు(కరకగూడెం), డిసెంబర్ 24.*

మండల పరిధిలోని ప్రాథమిక వైద్యశాలకు వైద్య సేవల నిమిత్తం నూతనంగా మంజూరైన 102 అంబులెన్స్ వాహనాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కారం మధు,సిబ్బంది స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ కేటాయించాలంటే గత ప్రభుత్వం హయాంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి



నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల ఆరోగ్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రమాదానికి గురైతే వెంటనే ఆసుపత్రికి వెళ్లే విధంగా అంబులెన్స్ లను నూతనంగా కేటాయించారని తెలిపారు. ప్రవేట్ హాస్పిటల్ లకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అన్ని రకాల మెరుగైన వైద్యం అందిస్తూ,గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సైతం మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వైద్య అవసరం వచ్చిన దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మన ప్రాంతంలోనే మెరుగైన వైద్యం అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్,ఎమ్మార్వో నాగ ప్రసాద్,వైద్యులు మధు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్ , తాజా మాజీ ఎంపీటీసీలు,సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఎర్రజెండా

## - ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మినారాయణ

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 24 :*



నిరుపేదలకు అండగా ఎర్రజెండా నిలుస్తుందని, కమ్యూనిస్టు నాయకుల పోరాట స్ఫూర్తిని తీసుకొని యువత ముందుకుసాగాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మినారాయణ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ నందు నిర్వహించిన సీపీఐ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించి 100సంవత్సరాలు అయిన సందర్భంగా శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 28న మణుగూరులో పినపాక నియోజకవర్గస్థాయి సీపీఐ జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, పాపయ్య, ఎస్డీ ఊమర్, రాములు, ప్రసాద్, రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్చీని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 24 :*



మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ ద్వారకా వీధిలో నూతనంగా నిర్మించిన ఆర్చీని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, గుడిపుడి కోటేశ్వరరావు, లోకేష్, సత్తయ్య, రాజు, భాస్కర్‌రావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కృష్ణ, మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏఈవో లక్ష్మణరావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 24 :*

మణుగూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈవో కొమరం లక్ష్మణరావు మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఆరబోసిన ధాన్యం తేమశాతన్ని పరిశీలించి తుఫాను ప్రభావం, రైతుల జాగ్రత్తలపై అవగామన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు ముత్యాల వెంకటేశ్వర్లు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన అభ్యుదయ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయండి

*పినపాక ప్రభాతవార్త డిసెంబర్ 24.*

ఆదివాసి హక్కుల కోసం చట్టాల కోసం 1974 లో ఏర్పడిన జాతీయ ఆదివాసి గిరిజన సంఘం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయాలని జాతీయ ఆదివాసి గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ జడ్పీ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే ఆదివాసి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన చట్టాల కోసం 1974 లో ఏర్పడిన జాతీయ ఆదివాసి గిరిజన సంఘం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఈనెల 26, 27 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించనునట్లు ఆయన తెలిపారు.గిరిజన అభ్యుదయ సంఘం,గిరిజన విద్యార్థి సంఘం పోరాటాల, ఉద్యమాల ఫలితంగా ఆదివాసి హక్కులు, చట్టాలు ప్రజల్లో చైతన్య ఏర్పడ్డాయని దాని ఫలితంగానే జీవో 3 ద్వారా వందలది, వేలాది మంది ఉద్యోగాలు పొందారని,అదే విధంగా భూ బదలాయింపు నిషేధ చట్టాలైన 1/59, 1/70, అటవి హక్కుల గుర్తింపు చట్టం - 2006,పేసా చట్టంతో ఆదివాసులు లబ్ది పొందాలని ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఆదివాసుల మెరుగైన అభివృద్ధి కోసం తోడ్పాలని,గిరిజన ఇసుక సొసైటీలపై జరుగుతున్న అన్యాయాలపై, బిటిపిఎస్ భూ నిర్వాసితులకు, సీతారామ ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టుల భూ నిర్వాసితుల పై జరిగిన అన్యాయంపై చర్చ సమావేశం జరుగుతుంది అన్నారు.ఇట్టి సమావేశానికి ఆదివాసీ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యమ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని డిసెంబర్ 26,27 తేదీల్లో జరిగే సెమినార్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), అతిథులుగా ఆదివాసి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జ నరసింహారావు దొర,ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్వే దొర,భద్రాచలం డివిజన్ నాయకులు సోయం శ్రీరామ్ పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ నేపథ్యంలో రైతన్నలు ఆందోళన

*అశ్వాపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త.*



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేయడంతో మండలంలోని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే మండలంలో వానాకాలం వరి కోతలు మూడొం తులకు పైగా పూర్తయి, కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యాన్ని రైతులు ఆరబెడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం నుండి చిరుజల్లులు పడుతుండటంతో ధాన్యాన్ని రాశులుగా చేస్తూ, తినకుండా టార్పాలిన్ లు కప్పుతున్నారు.

# 26న సిపిఐ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

*అశ్వాపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త.*



26న (రేపు) సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని పార్టీ మండల కార్యదర్శి అనంత నేని సురేష్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం వద్ద పార్టీ అరుణ పతకాన్ని ఆవిష్కరించుకొని, గౌతమి నగర్ కాలనీ గేటు దగ్గర నుంచి ఆటో సెంటర్ వరకు ప్రదర్శనగా సాగి, సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు కాదు తూర్పున సూర్యుడు ఉన్నంతవరకు, ఈ భూమి మీద మానవాళి ఉన్నంతవరకు సిపిఐ పార్టీ ఉంటుందని, నిత్యం నిరంతరం ప్రజల సమస్యల కోసం ప్రజా ఉద్యమాలు సాగిస్తామని ఈ పాలకవర్గాలకు తెలియజేయాలని అన్నారు. మండల సిపిఐ పార్టీ కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు సకాలంలో హాజరై శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

# ఎంపీఓకు సమ్మె నోటీసు అందజేసిన పంచాయతీ కార్మికులు

*అశ్వాపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త.*



పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ 27,28 తేదీలలో సిఐటియు, ఏఐటియుసి, ఇఫ్టు, టియుసిఐ సంఘాల(జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో చేపట్టనున్న సమ్మెలో భాగంగా, పంచాయతీ కార్మికులు మంగళవారం ఎంపీఓ ముత్యాలరావుకు ముందస్తుగా సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 24 గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# నిషేధిత గంజాయి పట్టివేత

*భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్ లో గల ఆర్టిఏ చెక్పోస్ట్ నందు పట్టణ ఎస్సై పి.వి.ఎన్. రావు ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా కనిపించిన కారును తనిఖీ చేయగా నిషేధిత గంజాయి ఉన్నట్లు గుర్తించారు. కారును గంజాయిని తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని విచారించగా హైదరాబాద్కు చెందిన ఎండి నదీమ్, షాహీనా అక్తర్ అనే భార్యాభర్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే డొంకరాయి వద్ద గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్కు తరలిస్తున్నట్లు తేలిందని వెల్లడించారు. వీరి వద్ద నుంచి గంజాయిని, మారుతి ఎర్టిగా కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. పట్టుబడిన గంజాయి బరువు 1.4 కేజీలు, విలువ రూ. 30వేలు ఉంటుందని తెలియజేశారు.

## రూ.కోటి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ



కామేపల్లి, డిసెంబర్ 24 (ప్రభాతవార్త):
పేదింటి ఆడబిడ్డలకు ప్రజా పాలన ప్రభుత్వం అండగా ఉంటుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ప్రజల అభివృద్ధి సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు.కామేపల్లి రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సీఎం సహాయనిధి రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం తాహశీల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాళ తీయించారని,అందిన కాడికి మంత్రులు, ప్రజాప్రతినిధులు దోచుకుని తిన్నారని ఆరోపించారు.ఇది చాలదన్నట్లు ప్రభుత్వంపై అర్థం పర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కుంభకోణాల్లో కూరుకుపోయారని,వారిని ఎవ్వరు కాపాడలేరని వెల్లడించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్న ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు.త్వరలో బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు.రూ.కోటి చెక్కులు పంపిణీచేసిన ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో జి.రవీందర్, ఏవో బి.తారాదేవి, ఎస్సై బి.సాయికుమార్, మండల వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరి చందన, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,ఎంపివో పి.ప్రభాకర్‌రెడ్డి,పిఆర్ఏఈ అశోక్,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు గుగులోత్ గబ్రూ నాయక్,మాలోత్ బావ్‌సింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఫత్తే అహ్మద్, మాజీ ఎంపీపీ జర్పల లక్ష్మణ్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, చల్లా మల్లయ్య, దేవెండ్ల రామకృష్ణ,బానోత్ నర్సింహానాయక్, శీలం పుల్లయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు,దుండిగాల శబరీనాథ్,ఆర్ఐ నక్రునాయక్,రెవిన్యూ కార్యాలయం సిబ్బంది బావ్‌సింగ్,మోసం రవి,కన్నమాల శ్రీను,ఏఈవో బి.శ్రీకన్య,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.తొలుత ఎమ్మెల్యే ఇందిరమ్మ మోడల్ గృహ నిర్మాణ స్థలంను పరిశీలించారు.

## నేడు ముచ్చర్లలో క్రిస్మస్ వేడుకలు

కామేపల్లి, డిసెంబర్ 24 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం ముచ్చర్ల లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో క్రిస్మస్ వేడుకలను బుధవారం ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మంగళవారం తెలిపారు.ఈ వేడుకలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిలుముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న వేడుకలలో క్రైస్తవ సోదరులు, పాస్టర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పర్ణశాలను ఉమ్మడి గ్రామపంచాయతీగా ఉంచాలి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామపంచాయతీని రెండు పంచాయతీలుగా చేయకుండా ఉమ్మడి పంచాయతీగానే కొనసాగించాలని పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలు మంగళవారం దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయంలో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. గత రెండు రోజులుగా పర్ణశాల గ్రామపంచాయతీని రెండు పంచాయతీలుగా వేరు చేయుటకు ఉన్నతాధికారులకు స్థానిక అధికారులు సమాచారం ఇచ్చినట్లుగా ప్రచారం కొనసాగుతుండడంతో పర్ణశాల గ్రామపంచాయతీలోని ములిమడుగు, గోవిందాపురం, పెరాయిగూడెం, తదితర గ్రామాల ప్రజలు దుమ్ముగూడెం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. పర్ణశాలను పంచాయతీను రెండు పంచాయతీలుగా చేస్తే కొన్ని గ్రామాలు అభివృద్ధి చెందవని, పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో పలు వేలంపాటల నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని, వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తెల్లం భీమరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తెల్లం హరికృష్ణ, పలువురు వివిధ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేజీబీవి టీచర్ల సమస్యలు పరిష్కరించాలి



టేకులపల్లి, (ప్రభాతవార్త):
కస్తూర్బా గాంధీ హాస్టల్లో పని చేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించి వారిని వెంటనే విధిలోకి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీలో టీచర్లు లేరని విద్యార్థులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... కేజీబీవీ లో టీచర్లు ధర్నాకు దిగడంతో కేజీబివి లో విద్యాను బోధించేవారు కరువయ్యారని అన్నారు.చదువుకునే విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి టీచర్ లేకుండా పోతున్నారన్నారు. కేజీబీవీ లో పనిచేసే డైలీ వేజ్ వర్కర్లు సమ్మెలో ఉండటంతో విద్యార్థులకు భోజనం సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 14 రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగడం లేదన్నారు. 10వ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు క్లాసులు జరగక, సిలబస్ కంప్లీట్ అవ్వక పరీక్షలు దగ్గరకు వస్తున్నాకొద్దీ విద్యార్థులకు టీచర్స్ లేక క్లాసులు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం గానీ, ప్రతిపక్ష పార్టీలు గానీ కనీసం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థులకు క్లాసులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టేకులపల్లి నాయకులు బాదావత్ ఉదయ్. సింధు మోనిక సుధ ప్రవల్లిక మధు కల్యాణి ,విద్యార్థినీలు విద్యార్థుల పాల్గొన్నారు.

## సిఆర్టిల సమ్మెను విరమింప చేయాలి



టేకులపల్లి, (ప్రభాతవార్త):
సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకత్వాన్ని, గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టిల సంఘం రాష్ట్ర నాయకత్వాన్ని వెంటనే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ కు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం అందజేసినట్లు టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిలాల్ తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి, బి.రమేష్ జిల్లా కలెక్టరేట్ దగ్గరలోని ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టి లు శ్రమదోపిడికి, వెట్టిచాకిరికి గురవుతున్నారని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారు చేస్తున్న నిరవధిక సమ్మెను విరమింపజేసి పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలలో చదువుతున్న పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాపరంగా నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబీవీ, ఐటీడీఏ సిఆర్టి లను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఆర్సి 2020 ప్రకారం మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని,పెండింగ్ జీతాలు అన్నింటిని వెంటనే వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని,రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,మరణించిన సిఆర్టి లకు 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి వారి కుటుంబం నుండి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,వారి సర్వీసుకు వెయిటేజీ ఇవ్వాలని వారు కోరారు. వీరి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్దగల ధర్నా చౌక్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, ఈ ధర్నాలో జిల్లాలోని ఎస్.ఎస్.ఏ ఉద్యోగులు, ట్రైబల్ వెల్ఫేర్ సి.ఆర్.టిలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ డి.చెన్నారావు,డి.సుధాకర్, ఎస్ఎస్ఏ ఉద్యోగులు మరియు సిఆర్టి లు ఆనంద్,పార్వతి,భాస్కరరావు, లక్ష్మినర్సు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రహదారులపైనే వాహనాల పార్కింగ్ అవస్థలు పడుతున్న ప్రజలు,వాహనాదారులు

టేకులపల్లి, (ప్రభాతవార్త):



రాకపోకలు అనువుగా ఉండాల్సిన రహదారులను కొందరు ఆక్రమణతో ఇరుకుగా మారడంతో వాహదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు



గురవుతున్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని బోడ్ క్రాస్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది.అదే కాక టేకులపల్లి మండల కేంద్రం కూడలి నుంచి కోయగూడెం ఓసీకి రోజు వందలాది బొగ్గు లారీలు తిరుగుతుంటాయి, ఈ క్రమంలో రోజు దుకాణాలకు, ఇతర అవసరాలకు వచ్చే ప్రజలకు, వాహదారులకు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారని ప్రజలు వాపోతున్నారు. బొగ్గు లారీలు వచ్చే క్రమంలో ఇరుకుగా ఏర్పాడి వాహనాలు వెళ్ళే పరిస్థితి లేకుండా పోతుందని, రహదారిపైనే నిత్యం ఆటోలు, వాహనాలు నిలుపడంతో ప్రయాణికులు సైతం రాకపోకలకు ఇబ్బందులు, జరుగుతున్నయని, భయందోళనకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇంటి యాజమానులు చిల్లర దుకాణాలు రోడ్లపైనే పెట్టించడంతో రహదారులపై ఇష్టారాజ్యంగా వాహనాల నిలుపడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని పలువురు అంటున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందు, డిసెంబర్ 24, (ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రజల ఆరోగ్యాల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే కోరం కనకయ్య హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న గర్భిణీలతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ సెంటర్, పరీక్షలు నిర్వహించే ల్యాబ్ ను పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు విడుదల నవీన్ భార్య ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం రోగుల పట్ల పర్యవేక్షణ ఉండాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రిలో రోగులకు ఏదైనా ఇబ్బంది కలిగితే తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హర్షవర్ధన్, రామ్ నివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, కాకాటి భార్గవ్, శారద, సతీష్, వెంకన్న, పడిదల నవీన్ తదితరులు ఉన్నారు.

## ఎలా ఉన్నాయి స్టూడెంట్స్ భద్రాద్రి జిల్లాలోని అందాలు..?

### -తన్మయత్వంతో పులకరించి మంత్రముగ్ధులయ్యారా ..?
### -భద్రాద్రికి విహారయాత్రకు వచ్చిన విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్



*భద్రాచలం, ప్రభాతవార్త :*
ఎన్నా ఉన్నాయి స్టూడెంట్స్ భద్రాద్రి జిల్లాలోని అందాలు ...!? ఆకట్టుకున్నాయా ... తన్మయత్వంతో పులకరించి మంత్రముగ్ధులయ్యారా ...!? మేమేని సందర్శించారు ... వాటిలో ఏమి గమనించారు ...అంటూ జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ మంగళవారం వికారాబాద్ జిల్లా జీవన్ పేట గ్రామం నుంచి విహారయాత్రకు వచ్చిన విద్యార్థులతో ఆయన సరదాగా ముచ్చటించారు. గోదావరి కరకట్ట ప్రదేశాలలో ముక్కోటి ఏకాదశి



ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తున్న సమయంలో గోదావరి అందాలను తలకిస్తున్న ఆ విద్యార్థులను పిలిచి కలెక్టర్ మాట్లాడారు. భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి వారి దర్శనం, పర్ణశాలలోని సీతమ్మ వారి నారచీరల ప్రదేశాలు, పాపికొండల విహారయాత్ర యొక్క అనుభూతిని గురించి పిల్లల చేత అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ జిల్లాలో పర్యాటకానికి సంబంధించిన ఎన్నో గ్రామాలు ఉన్నాయని, ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఐటిడిఏ ప్రాంగణంలో ముస్తాబు చేస్తున్నామని, అందరికీ ఆకర్షించేలా ట్రైబల్ కళాఖండాలకు సంబంధించిన స్టాల్స్, ట్రైబల్ వంటకాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని విద్యార్థినీ విద్యార్థులు అందరూ తమ తల్లిదండ్రులతో కలిసి వచ్చి తప్పకుండా ఈ పర్యాటక స్థలాలను దర్శించి గిరిజనుల యొక్క కల్చర్, వింతలు విశేషాలు తెలుసుకుని మీ జిల్లాకు చెందిన గ్రామాలలోని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు కలెక్టర్‌తో ఫోటో దిగి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## మూడెకరాల భూమి ఉన్న వారిని వ్యవసాయ కార్మికులుగా గుర్తించాలి



*చర్ల, ప్రభాతవార్త :*
సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన ప్రజాపంద అనుబంధ సంఘమైన ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం డివిజన్ అధ్యక్షులు పాలెం సుక్కయ్య, డివిజన్ కార్యదర్శి దాసరి సాయిబాబు మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులతో పాటు 3 ఎకరాలు భూమి ఉన్న వారందరినీ కూడా వ్యవసాయ కార్మికులు గా గుర్తించి అందరికీ సంవత్సరానికి రూ.12 వేలు జీవనబృత్తి ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య బీమా కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి కెచ్చెల కల్పన హాజరై మాట్లాడారు. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగు రైతులకు ఒక వరం



*దమ్మపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త:*
మునగ సాగు సన్న, చిన్న కారు రైతులకు ఒక వరమని వ్యవసాయ సహాయ సంచాలకులు రవి కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నల్లకుంట ప్రాంతంలో తాళ్ళ శంకర్‌రావు సాగు చేస్తున్న మునగ సాగును ఎడిఎ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మునగ సాగు పంటను సాగు చేసేందుకు గాను రైతులకు ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇందుకు గాను మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా విత్తనాలు, మొక్కలు, గంతులు తవ్వడం, మొక్కలు నాటడం వంటివి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలకు రూ.2వేలు, నర్సరీ బ్యాగ్‌కు రూ.1000, ఎరువులు, విత్తన శుద్ధి కోసం తదితర ఖర్చులు రైతులు పెట్టినవి ఉపాధిహామీ ద ఆవరా పూర్తిగా తిరిగి పొందవచ్చునని అన్నారు. రైతులకు మేలు చేసే మునగ సాగును సన్న, చిన్న కారు రైతులు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఎఇఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27,28 తేదీల్లో పంచాయతీ కార్మికుల సమ్మె



*చర్ల, ప్రభాతవార్త :*
మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, ప్రతి కార్మికుడికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 27, 28 తేదీల్లో రెండు రోజుల సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో చర్ల మండలంలోని 26 గ్రామపంచాయతీలో ఉన్న కార్మికులందరూ పాల్గొంటున్నట్లు మండల పంచాయతీరాజ్ అధికారికు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు చర్ల మండలనాయకులు, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటియు) నాయకులు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పంచాయతీ కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు .మల్టీపర్పస్ విధానం వల్ల తీవ్రమైన పని భారం పెరిగిందని అనేక రకాల ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడం లేదని ఆ కార్మికుడి కుటుంబం అనాధగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. ప్రమాదాల కారణం అవుతున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పుతుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలు మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల సమ్మె ద్వారా ప్రభుత్వం దిగి రాకపోతే నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు కల్లూరు నరసింహారావు, ముకుందం, రామకృష్ణ, ప్రసాద్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## రూ.7.95లక్షల ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జారె





*దమ్మపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త:*
మెరుగైన వైద్యం నిమత్తం ప్రభుత్వం నుండి మంజూరైన రూ.7.95లక్షల ఎల్ఓసి చెక్కును అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా సంబంధిత కుటుంభానికి అందజేశారు. మంగళవారం మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి పలు సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఎమ్మెల్సీ స్వీకరించారు. కొన్ని సమస్యలకు సంబంధించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జారె ఆదేశించారు. ఇదిలా ఉండగా దమ్మపేటకు చెందిన భూక్యా ఏసు కుమార్తెకు అత్యవసర చికిత్స కోసం మంజూరి చేయించిన రూ.7.95లక్షల ఎల్ఓసి చెక్కును కుటుంబ సభ్యులకు జారె అందజేశారు. అదే విధంగా జక్కా వెంకటేశ్వరావుకు చికిత్స నిమిత్తం మంజూరైన రూ.45వేల ఎల్ఓసి చెక్కును అందించి హైదరాబాద్ ట్రీట్‌మెంట్ నిమిత్తం పంపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం



*దమ్మపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త:*
సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. మంగళవారం మండలంలోని ముష్టిబండ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త, మహానుభావులు బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యసభలో అమిత్‌షా అవమానించడం బాధాకరమన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా నేడు అతని దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని వెంటనే అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్ష్మినారాయణ, కొలికపోగు శ్రీనివాసరావు, పెద్దోడు, వెంకటేశ్వరావు, జగపతిరావు, దాట్ల అశోక్, ప్రశాంత్, నారపోగు అనిల్, శ్రీరాములు, లచ్చన్న, వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## ఆపార్‌కార్డు పై అవగాహన సదస్సు

*చర్ల, ప్రభాతవార్త :*
చర్ల మండలం కేంద్రంలోని గురు దేవ్ విద్యాలయం లో మంగళవారం ఆపార్ కార్డు జనరేట్ చేయడం పై విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన, సందేహ నివృత్తి కొరకు ఆపార్ అవగాహన సదస్సు నిర్వహించారు.మండల విద్యా శాఖాధికారి పరిటాల వెంకటరమణ, మండల స్థాయి లో ఆపార్ కార్డ్ జనరేట్ చేయుటకు ఆపార్ స్ట్రాంగ్ పర్సన్ గా నియమించబడిన యాదగిరి కార్యక్రమానికి హాజరై, తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేసారు. ఎంఈవో వెంకట రమణ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఈ ఆపార్ కార్డ్ తప్పనిసరి అని, వీటిలో ఎటువంటి తప్పులు లేకుండా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకుపాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.జి.వి.ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు.

## సీసీ రోడ్లను పరిశీలించిన డిప్యూటీ సీఈవో

కారేపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా డిప్యూటీ సిఈఓ నాగ పద్మజ మంగళవారం సింగరేణి మండలంలో పర్యటించారు. ఎంపీడీవో కార్యాలయంలో పలు అంశాలను గూర్చి సీనియర్ అసిస్టెంట్ సాంబశివరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిధిలోని భాగ్యనగ తండా, విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం జిల్లా పరిషత్ నిధుల ద్వారా నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించారు. గ్రామాలలో తిరిగి పారిశుధ్య కార్యక్రమాలు, ఇతర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.

## క్రైస్తవ బంధువులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క

వైరా, డిసెంబర్24,ప్రభాతవార్త:



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరీసోదరీమణులకు డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించని చెప్పిన యేసుక్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికి దిక్సూచిగా నిలుస్తుందని, శాంతి సహనం కరుణ ప్రతిఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీససదా అనుసరించాలిన మార్గం అని అన్నారు. యేసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రేస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత రహితంగా పరిపాలన చేస్తుంది. క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదరసోదరీమణులకు ఆనందంగా వేడుకగా ఈ పండుగను జరుపుకోవాలని కోరారు.

## నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్

వైరా, డిసెంబర్24,ప్రభాతవార్త:



ప్రేమాభావం సేవాతత్పరతను క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గ, దేశవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరసోదరీమణులకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ శుభం కలగాలని యేసు ప్రభువును ప్రత్యేకంగా ప్రార్ధించారు. క్రిస్టియన్ సోదరసోదరీమణులు ఆనందోత్సహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని కోరారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:



క్రైస్తవ కుటుంబాలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పేద ధనిక తరతమ్యంలోకుండా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు చూపుని శాంతి, ప్రేమ మార్గాన్ని ఎంచుకొని సమాజంలో ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలిగితే సమాజంలో శాంతిని నెలకొల్పినవారమవుతామని, ప్రజా స్వామ్య భారత దేశంలో ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ మత సామరస్యాన్ని చాటాలని వారు కోరారు.

## స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పర్యటించిన డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క



వైరా, డిసెంబర్24,ప్రభాతవార్త:

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరస్వామి ఆలయం వద్దకు వెళ్లిన మల్లు భట్టివిక్రమార్కకు



అర్చకులు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్లు భట్టివిక్రమార్క శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను పరిశీలించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని



అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నూతి సత్యనారాయణ, శీలం వెంకటనర్సిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## రాములు మృతికి సీపీఎం నివాళి

కారేపల్లి డిసెంబర్ 24 ప్రభాతవార్త:



సిపిఐ(ఎం) సభ్యుడు ఆర్టీసీ యూనియన్(సీఐటీయు) నాయకుడిగా పనిచేస్తున్న కోయల రాములు(58) ఖమ్మం హాస్పటల్ మంగళవారం మృతి చెందాడు. మాదారం చెందిన రాములు ఆర్టీసీ ఉద్యోగ రీత్యా మణుగూరులో స్థిరప డ్డారు. రాములు మృతదేహాన్ని మాదారంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య సందర్శించి మృతదేహం పై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ కోయల రాములు మృతి ఆయన కుటుంబానికే కాక కార్మిక ఉద్యమానికి తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. మణుగూరు ప్రాంతంలో సిపిఐ(ఎం) , ఆర్టీసీ ఎస్.డబ్ల్యూ.ఎఫ్ (సిఐటియు) యూనియన్ పెరుగుదలకు ఎనలేని కృషి చేశారన్నారు. తుది శ్వాస వరకు ఉద్యమ అభివృద్ధికి పనిచేసిన నికార్సైన కమ్యూనిస్టు రాములు సేవలు మరువలేనివని తెలిపారు. రాములు కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, సిఐటియు రాష్ట్ర నాయకులు మధు, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు.ఎస్‌ఏ నబి, మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు కొడిశాల రామారావు, వేటుకూరి నాగేశ్వరరావు, పిట్టల నాగమణి, తుమ్మోజు రామ్మూర్తి, బాగం వెంకటఅప్పారావు, ఎండి అబ్బాస్, సాంబశివరావు, పద్మ, సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## రైతుల పంటలను దోచుకునేందుకే నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానం



వైరా, డిసెంబర్24,ప్రభాతవార్త:

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయకుండా మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులు దోచుకునేందుకు వీలుగా కేంద్ర నూతన వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని తీసుకొచ్చిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కెఎం పిలుపు మేరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా రింగు రోడ్డు సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టి నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రాలను దగ్ధం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు, చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను అమలు చేయమని కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చి ఆవరణలో దొడ్డిదారిన అవే నల్ల చట్టాల అమలుకు పూనుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, యనమద్ది రామకృష్ణ, మాడపాటి మల్లికార్జున్, మల్లెంపాటి ప్రసాద్, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## గరికపాడులో సిసి రోడ్లకు శంకుస్థాపన



వైరా, డిసెంబర్24,ప్రభాతవార్త:

వైరా మండలం గరికపాడు గ్రామంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆదేశాలతో మంజూరైన రూ.64లక్షలతో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు మంగళవారం మండల కాంగ్రేస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి గ్రామ ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి దానియేలు, దొడ్డా పుల్లయ్య, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, పమ్మి అశోక్, రామకృష్ణ, విజయరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

వైరా, డిసెంబర్24,ప్రభాతవార్త:




వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లయన్ కట్ల సురేష్ సహకారంతో నాగుల్‌మీరా అనే డయాలసిస్ పేషెంట్‌కు మంగళవారం రూ.5వేలు విలువ చేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఉపేంద్రరావు, మరికంటి రాంగోపాల్, చెరుకూరు శ్రీనివాసరావు, చింతోజు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారణకై వ్యవసాయ మార్కెట్ చుట్టూ సోలార్ ఫెన్సింగ్



*కల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

మరి ఎన్నడూ లేని విధంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ దినదినాభివృద్ధిగా ఎదగాలని, ఇది అందరి కలల సహకారం అవ్వాలని కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ అన్నారు. మంగళవారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ ఆధ్వర్యంలో పాలకమండలి సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు చేశారు. 2 వేల మెట్రిక్ టన్నుల గోడౌన్ నిర్మించుటకు గాను నిర్మాణానికై కోతుల బెడద నివారణకై మార్కెట్ యార్డ్ చుట్టూ సోలార్ ఫెన్సింగ్ నిర్మించుటకై తీర్మానించారు. మరి ఎన్నడూ లేని విధంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి బాటలో నడిపించే దిశగా పాలకవర్గం అభివృద్ధికి బాటలు వేయాలని ఉమ్మడి తీర్మానం మార్కెట్‌కు లాభదాయకంగా ఉండాలని, ఐక్యతే నిలయమని, ఇటు పాలకమండలి, సిబ్బంది ప్రతి ఒక్కరం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభివృద్ధి బాటలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ అధికారిణి రూప, మార్కెట్ డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి పంతులు, సూపర్‌వైజర్ జగదీష్‌కుమార్, సిబ్బంది సాత్విక తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరి సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు: చైర్మన్

*సత్తుపల్లి డిసెంబర్ 24 ప్రభాతవార్త*



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సత్తుపల్లి పట్టణ క్రైస్తవ సోదరసోదరీమణులకు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ మంగళవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మానవాళి అంత సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటు. ధర్మాన్ని ఆచరించేవారికి ధైర్యం, మెండుగా ఉంటుంది అనేందుకు ఏసు క్రీస్తు జీవితమే ఒక తార్కాణం. ధర్మం కోసమే పెద్దలను ప్రశ్నించి శిలువ ఎక్కారు. అయినప్పటికీ ఏ దశలోనూ భయపడకుండా తన సువార్తను ఎంతో సహనంతో, సాహసంతో ప్రవచించారు. క్షమ, కరుణ, ప్రేమ, త్యాగం అనేవి మానవ జీవితానికి అవసరమని. వాటిని పాటించాలని చెప్పిన క్రీస్తు బోధనలను అందరూ ఆచరించాలి అని చైర్మన్ మహేష్ చెప్పారు. అనంతరం సత్తుపల్లి పట్టణ క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయనక్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కిస్మిస్ శుభాకాంక్షలు చెప్పిన మాజీ ఎమ్మెల్యే సం ద్ర

*సత్తుపల్లి డిసెంబర్ 24 ప్రభాత్ వా ర్త*

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ క్రైస్తవ సోదరి సోదరులకు అందరికీ సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర



వెంకట వీరయ్య మంగళవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దైవ కుమారుడు జీసస్ మానవుడిగా జన్మించిన రోజును ప్రపంచమంతా క్రిస్మస్‌గా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది మనిషిని నిరంతరం సన్మార్గంలో నడిపించే దైవికమైన ఒక భావన అని సండ్ర చెప్పారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం-త్యాగాలకు జీసస్ తన జీవితం ద్వారా బాటలు వేశారని సండ్ర చెప్పారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ,ఆకాశమంత సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం కలిగి ఉండాలన్నారు. ఇవీ జీసస్ తన జీవితం ద్వారా మనకు ఇచ్చిన సందేశాలని సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి - మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



*పెనుబల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

రాబోయే రోజుల్లో జరగబోయే ప్రజా ఉద్యమాలకు గ్రామాల్లోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కార్యకర్తలను కోరారు. మంగళవారం పెనుబల్లిలోని బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు నివాస గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి సండ్ర మాట్లాడుతూ అధికార



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. వీటన్నింటిని ప్రజలకు వివరిస్తూ ఉద్యమాలకు సిద్ధంగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులతో ప్రజా ఉద్యమాలను, కార్యకర్తలను అణచివేయాలని చూస్తున్నారని వీటన్నంటికి బెదిరిదే లేదని అన్నారు. ప్రతి కార్యకర్త రానున్న రోజుల్లో సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకటరావు, కోటగిరి సుధాకర్‌బాబు, మందడపు అశోక్‌కుమార్, పసుమర్తి వెంకటేశ్వరరావు, చెక్కిలాల లక్ష్మణరావు, కొప్పుల గోవిందరావు, చిలుకూరి వెంకట రామారావు, నాగదాసు, చింతనిప్పు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సండ్ర పరామర్శ....

పెనుబల్లి గ్రామానికి చెందిన ముత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు తదితరులున్నారు.

# చర్చిలకు స్వీట్లు అందజేసిన సండ్ర



*కల్లూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

క్రిస్టమస్ మరియు నూతన సంవత్సరం సందర్భంగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండలంలోని అన్ని చర్చిలకు, ప్రభుత్వ కార్యాలయాలకు స్వీట్ల బాక్సులు పంపిణీ చేశారు. ముందుగా టిజిఎం, బాప్టిస్ట్, సిఎస్ఐ చర్చి పాస్టర్లు పి.ఏనోష్‌కుమార్, టి. నిర్మల్‌కుమార్, టి. సంజీవరావు, జీ. జీవన్‌కుమార్, దయాకర్, బాలరాజు, డేవిడ్ రాజులకు స్వీట్లు అందజేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరులకు తాళ్లూరి హరిబాబుక్రిస్మస్ శుభాకాంక్షలు

*పాల్వంచ, డిసెంబర్ 24 - ప్రభాతవార్త:*

జిల్లాతో పాటు నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులకు యారో ఎంటర్ ప్రైజెస్ సంస్థ అధినేత తాళ్లూరి నాగలక్ష్మి, స్వేరోస్ జిల్లా అద్యక్షుడు తాళ్లూరి హరిబాబులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు., క్రైస్తవ సోదరులు ఎంతో ఘనంగా పండుగ జరుపుకోవాలని కోరారు. . పేద ధనిక తరతమ్యంలోకుండా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు చూపుని శాంతి, ప్రేమ మార్గాన్ని ఎంచుకొని సమాజంలో ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలిగితే సమాజంలో శాంతిని నెలకొల్పినవారమవుతామని అన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# క్రిస్టియన్ సోదరులకు స్వీట్లు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



*తల్లాడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

అధికారంలో ఉన్నా లేకున్నా పండుగ యొక్క విశిష్ఠతను గౌరవించడం కోసం క్రిస్టియన్ సోదరులకు స్వీట్లు పంపిణీ చేయడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మంగళవారం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి ఇంటి వద్ద క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ సందర్భంగా చర్చిల్లో పంపిణీ చేయడం కోసం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీట్ల విలువ ఎంతనదే కాకుండా ప్రజల మనోభావాలను తెలుసుకొని నాయకులు కలిసికట్టుగా వెళ్ళి చర్చిల్లో మూడు రకాలుగా పండుగు జరుపుకుంటారని, స్వయంగా వెళ్ళి ఇవ్వండని కోరారు. క్రిస్టమస్ వేడుకలకు ముందే చర్చిల్లోకి వెళ్ళి పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలపాలని నాయకులు హితబోధ చేశారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



*తల్లాడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కారుణ్య సోషల్ సర్వీస్ సొసైటీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా పశువులపాక సెట్టింగ్‌ను ఏర్పాటు చేశారు. 150 మంది విద్యార్థులకు కిస్మస్ బహుమతులను కారుణ్య సోషల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు జి. బాలరెడ్డి పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షురాలు జి.ఝాన్సీ శుభాకాంక్షలు తెలిపారు. సుమధుర క్రిస్మస్ భక్తి గీతాలను గాయకులు డి. జోజి, టి. ఆంధ్రప్ప ఆలపించారు. క్రిస్మస్ తాతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు డి. సంతోష్, తిరుపతమ్మ, జి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వానికి అనూహ్య మద్ధతు

*తల్లాడ, డిసెంబర్ 24, ప్రభాతవార్త*



టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి తల్లాడ పట్టణంలో అనూహ్య మద్ధతు లభిస్తుందని దూపాటి భద్రరాజు వెల్లడించారు. మంగళవారం తల్లాడ పట్టణంలో రూ. 100లకు టిడిపి సభ్యత్వం నమోదు ఆన్‌లైన్ ప్రక్రియకు కార్యకర్తల నుండి మద్దతు లభిస్తుందని, గతంలో కూడా ఎంతో మందికి ఇన్సూరెన్స్ ద్వారా లబ్ది పొందారని గుర్తు చేశారు. ఎవరికి వారు స్వచ్ఛందంగా టిడిపి సభ్యత్వం రూ. 100లు చెల్లించి తీసుకుంటున్నారని అన్నారు. అయితే వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే అనుకోకుండా ఏదేనీ ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని గుర్తు చేశారు.

## జీళ్లచెరువులో ఘనంగా సెమీక్రిస్మస్



**కూసుమంచి, డిసెంబర్ 24 (ప్రభాతవార్త) :**
క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జీళ్లచెరువు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకుడు పెంద్ర అంజయ్య తెలిపారు. మంగళవారం గ్రామంలోని వీధినంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి, దైవజనులు ఆరాధన గీతాలు ఆలపిస్తూ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, కొండ శ్రీనివాసరావు క్రైస్తవ సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు జన్మదినాన్ని ప్రతిఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీనివాస్, గోపగాని వీరబాబు, పెంద్ర వెంకన్న, గుమ్మడెల్లి భిక్షం, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి నగేష్, గుమ్మడెల్లి వీరబాబు, పాస్టర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలి



**కూసుమంచి, డిసెంబర్ 24 (ప్రభాతవార్త) :**
సీపీఐ శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీసభ్యులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం కూసుమంచి మండలపరిధి గైగోళ్లపల్లిలో గ్రామశాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న పార్టీ శతజయంతి ఉత్సవాలను మండలంనుంచి అధికసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పేద ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం పార్టీ పనిచేస్తుందని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధపోరాటం, దున్నేవానికే భూమి దక్కాలని ఎన్నో పోరాటాలు సీపీఐ నడిపిందని తెలిపారు. ఈ క్రమంలో ఎందరో తమ విలువైన ప్రాణాలు త్యాగం చేశారని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్ల లింగయ్య, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు జగన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, లాల్‌సింగ్ తండా శాఖ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు జిల్ల శంకర్, అల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్, పాండు రంగాచారి, బొడ్డు నవీన్, వెంకటయ్య, జిల్ల గురవయ్య, తేలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్‌తో కూలీల సమస్య అధిగమించవచ్చు

**కూసుమంచి, డిసెంబర్ 24 (ప్రభాతవార్త) :**
వరిసాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి ఖర్చులు తగ్గించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి రామడుగు వాణి సూచించారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలోని నెల్లూరి జగన్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రమ్ సీడర్‌తో వరి నాటే విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం నేలపట్ల, పోచారం గ్రామాలలో రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పామాయిల్ సాగు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని, రైతులందరూ పామాయిల్ సాగుపై శ్రద్ధ చూపాలని కోరారు. నీటి వసతి ఉన్న ప్రాంతాలలో ఈ పంట సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఒక ఎకరం వరి సాగుచేసే నీటితో మూడు ఎకరాల పామాయిల్ సాగు చేయవచ్చని తెలిపారు. పామాయిల్ నాటిన నాటి నుంచి నాలుగో సంవత్సరం నుంచి 20సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. మొక్కలు, డ్రిప్ మొదలైనవి సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు ఏఈవోలు ప్రియాంక, వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించండి



**నేలకొండపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. మంగళవారం మంగాపురంతండా గ్రామం నందు గ్రామ సిపిఎం పార్టీ నూతన కమిటిని ఎన్నుకున్నారు. సిపిఎం పార్టీలో కొత్తగా చేరిన వారికి పార్టీ సభ్యత్వంను ఆయన అందచేసారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన రైతులు అందరికి వెంటనే రుణమాఫీ చేయాలని, పేదలు అందరికి ఇందిరమ్మ ఇళ్ళను, ఇళ్ళ స్థలాలను, పెన్షన్‌లను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు భూక్య కృష్ణ, మంగాపురంతండా గ్రామ సిపిఎం కమిటి నూతన కార్యదర్శి తేజావత్ కిరణ్, నాయకులు సంజయ్, రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో నాగుపాము ప్రత్యక్షం

**నేలకొండపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**



పైనంపల్లి గ్రామం లోని శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి (శివాలయం) దేవాలయం నందు మంగళవారం నాగుపాము పడగవిప్పి భక్తులకు దర్శనమిచ్చింది. దేవాలయంలో ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా నాగుపాము ప్రత్యక్షమైంది. సాక్షాత్తు శివుని మెడలో ఉండే నాగుపాము ప్రతక్ష్యంగా కనిపించడంతో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలోని నాగుపామును చూసేందుకు గ్రామస్తులు, భక్తులు తరలివచ్చి పూజలు చేసారు.

## దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం కావాలి



**నేలకొండపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**
దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం కావలసిన అవసరం ఎంతో ఉందని నూతక్కి గంగాధర్‌రావు (ఎన్‌జిఆర్) ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. దివ్యాంగుల అభివృద్ధి కోసం తమ సంస్ధ ఎల్లవేళ్ళలా కృషి చేస్తుందని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి లోని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యాలయం నందు ఎస్ఆర్‌డిఎస్ ఎనేబుల్ ఇండియా సంస్ధ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వ్యాపార నైపుణ్య శిక్షణా కార్యక్రమంను పది రోజులల పాటు నిర్వహించి సర్టిఫికెట్‌లను అందచేసారు. ఈ సమావేశంకు టిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎస్‌బిఐ ఆర్ఎస్ఇటిఐ డైరక్టర్ చంద్రశేఖర్, ఎనేబుల్ ఇండియా తెలంగాణ స్టేట్ మేనేజర్ కొత్త మల్లిఖార్జున్, వాసవి క్లబ్ ప్రముఖుడు దోసపాటి చంద్రశేఖర్, గెల్లా జన్‌మోహన్‌రావు, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు బండి నాగేశ్వరరావు, రీడో సంస్ధ డైరక్టర్ నామా కార్తీక్, నేషనల్ సర్వీస్ సొసైటీ జిల్లా కన్వీనర్ శ్రీనివాసరావు, ఎస్ఆర్‌డిఎస్ గడ్డం రాంబాబు, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి, సభ్యులు కొంగడర నారాయణరావు, ఎండి జమాల్, ఎస్ఆర్‌డిఎస్ ప్రతినిధి ధరావత్ జానకి, సాయి కిరణ్, ప్రసాద్, నర్సింహారావు, మధు, పలువురు ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## పత్తి కొనుగోళ్ళు కేంద్రంకు రెండు రోజులు సెలవులు

**నేలకొండపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**
ఈ నెల 25, 26వ తేదీలలో క్రిస్‌మస్, బాక్సింగ్‌డేలను పురస్కరించుకుని రెండు రోజుల పాటు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ పరిధి లోని ముదిగొండ మండలం లోని సువర్ణాపురం వద్ద గల ఉషశ్రీ కాటన్ అండ్ జిన్నింగ్ మిల్లు నందు సిసిఐ వారు ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రంకు సెలవులు ప్రకటించినట్లు నేలకొండపల్లి వ్యవసాయ మారె ంకట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి నందు విలేకరులతో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రెండు రోజుల పాటు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించినందున సిసిఐ వారు పత్తి కొనుగోళ్ళు చేయరని ఆయన చెప్పారు. తిరిగి ఈ నెల 27వ తేదీన సిసిఐ వారు యధావిధిగా పత్తి కొనుగోళ్ళు జరుపుతారని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని పత్తి రైతులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## రైతులకు ఎటువంటి ఇబ్బందులు పెట్టవద్దు



**నేలకొండపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు పెట్టవద్దని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావువెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన సందర్శించారు. కొనుగోలు కేంద్రం నందు ధాన్యం తేమ శాతాన్ని ఆయన పరిశీలించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆయన రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి ఆయన పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బోదులబండ, రామచంద్రాపురం పిఏసిఎస్‌ల అధ్యక్షులు అనంతు కాశయ్య, గూడవల్లి రామబ్రహ్మం, వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి వి.నాగేశ్వరి, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ సందీప్, సూపర్‌వైజర్ గోపి, బోదులబండ, పైనంపల్లి పిఏసిఎస్‌ల సిఇవోలు ఏ.నాగేశ్వరరావు, జగదీష్, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అడ్వయిజర్ కమిటిలను వెంటనే ఏర్పాటు చేయాలి

**నేలకొండపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త:**
భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డులో ప్రభుత్వం వెంటనే అడ్వయిజర్ కమిటిలను ఏర్పాటు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముదాము శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. మంగళవారం నేలకొండపల్లి నందు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే అడ్వయిజర్ కమిటీలలో కార్మిక సంఘాల నాయకులతోనే ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ఇందిరమ ఇళ్ళ నిర్మాణాలలో స్ధానికంగా ఉండే కార్మికులకు ఉపాధి కల్పించాలని ఆయన చెప్పారు. వెల్ఫేర్ బోర్డు నష్టపరిహారాలను రెట్టింపు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.10లక్షలు, సాధారణ మరణానికి రెండు లక్షలు చేయాలని, ప్రసూతి కానుక, వివాహ కానుక, మట్టి ఖర్చులు వంటి వాటిని రూ.లక్షకు పెంచాలని ఆయన చెప్పారు. అలాగే, 60 ఏళ్ళు నిండిన భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మేడికొండ నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, గండారపు రామారావు, ఎస్‌కే.ఖాజా, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదవిలో కొనసాగే నైతిక హక్కు అమిత్ షాకు లేదు






## రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేయడం దారుణం

## రాజ్యాంగాన్ని బలహీనపరిచేందుకు బిజెపి కుట్ర చేస్తోంది

## డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

కేంద్ర హోం మంత్రిగా అమిత్ షా పదవిలో కొనసాగే నైతిక హక్కును కోల్పోయారని రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ అంబేద్కర్ ను ఉద్దేశించి అమీషా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖమ్మంలో జరిగిన భారీ ర్యాలీలో భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి బయలుదేరిన భారీ ర్యాలీ జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ గిడ్డంగులు సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ప్రభుత్వం ప్రధాన ఎజెండా అని అన్నారు . రాజ్యాంగ మార్పుకు హక్కుల అనడానికి బిజెపి కుట్ర చేస్తుందంటూ గత ఐదు సంవత్సరాలుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి వివరిస్తున్నారని , అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో రాహుల్ చేస్తున్న ఆరోపణ నిజమైందనే సత్యం తేటతెల్లమైంది అన్నారు . భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్రపతిని కోరుతున్నట్టు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన కలుగుతుందంటే అందుకు రాజ్యాంగం దానిని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి కారణమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆ మేధావికృషిని గుర్తించి అందరూ నివాళులర్పిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం అంటే ఏ కొద్దిమంది దళితులో, పేదవారు బలహీన వర్గాలు గిరిజనులకు సంబంధించినది కాదని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి సంబంధించినదని అన్నారు. ఇంత గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు అని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ప్రపంచ దేశంలో అత్యున్నత రాజ్యాంగం కలిగిన దేశం భారతదేశం అని అమిత్ షా వ్యాఖ్యలు యావత్ జాతిని కించపరిచేలా ఉన్నాయని విమర్శించారు. దేశంలో అన్ని కులాలు, మతాలు అన్నదమ్ముల కలిసి ఉంటున్నాయని ,బిజెపి నీచ సంస్కృతికి తెర లేపుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపీ పార్టీ పునరాలోచించుకోవాలి అని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టరు కి మేమోరాండం ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, మాజీ శాసనమండలి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటీ, అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ ,కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఐ ఎన్ టి యు సి, మహిళా,సేవాదళ్ ,ఎస్సీ సెల్ , కిసాన్ సెల్, కాంగ్రెస్ ఓబీసీ సెల్, మైనార్టీ అధ్యక్షులు కొత్త సీతారాములు, సయ్యద్ గౌస్ బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్ . టిపిసిసి సభ్యులు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ , రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు, హారికా నాయుడు, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,యువజన కాంగ్రెస్ నాయకులు నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మి వెంకన్న,మిక్కిలినేని మంజుల ,ముస్తఫారఫేధాభేగం, కొప్పెర సరితఉపేందర్, పల్లెబోయిన భారతిచంద్రం, , షేక్ జాన్ భి మీరా, రావూరి సైదుబాబు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,చల్లా ప్రతిభరెడ్డి,లక్ష్మి, షేక్ నసీమ,అనిల్, దొడ్డ ప్రవీణ్,ఏలూరి రవి,బాణాల లక్ష్మణ్,నరాల నరేష్, గజ్జెల్లి వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,సంపటం అరసింహారావు,సాదే శంకర్, తూములూరి లక్ష్మినరసింహరావు, కల్వకుంట్ల గోపాల్, గడ్డికొప్పుల ఆనందరావు, పాషా, కందుల శ్రీను, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాలన చేతకాక ప్రజలపై భారం



## - ఇచ్చిన హామీలు అమలుచేసేవరకు కాంగ్రెస్‌ను నిలదీయాలి

## - మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 24**

ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు పాలన చేతకాక ప్రజలపై భారంమోపుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పది సంవత్సరాలు పేద, మధ్య తరగతి కుటుంబాల కోసం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని, వాటిని నడిపించలేక ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీ విజయం కోసం కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఇచ్చిన అన్ని హామీలు అమలుచేసేవరకు కాంగ్రెస్‌నాయకులను నిలదీయాలన్నారు. అనంతరం పలుపార్టీల నుంచి 20కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో మణుగూరు మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, కోకన్వీనర్లు బొలిశెట్టి నవీన్, నూకారపు రమేష్, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీను, యాదగిరిగౌడ్, ఆవుల నర్సింహారావు, ముద్దంగుల కృష్ణ, బర్ల సురేష్, జక్కం రంజిత్, మాజీ సర్పంచ్ కాయం తిరుపతమ్మ, మాజీఉపసర్పంచ్ ఎస్కే .పేంటుమియా, చిడెం నాగేశ్వరరావు, జక్కుల రమణ, సునీత, జక్కుల రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత ఉత్సాహంగా ఆవిర్భావ వేడుకలు

## - మణుగూరు ఏరియాలోనే బొగ్గు ఉత్పత్తి ఎక్కువ

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## - ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

## - స్టాల్స్, సేవా సభ్యులకు, ఉత్తమ ఉద్యోగులు, అధికారులకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 24 ః**




మణుగూరు ఏరియా భద్రాద్రిస్టేడియంలో సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం రాత్రి అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కోల్‌బెల్ట్ అన్నిఏరియాల కంటే మణుగూరు ఏరియాలోనే బొగ్గు ఉత్పత్తి ఎక్కువగా వస్తుందని అన్నారు. నేను కూడా సింగరేణి కుటుంబం నుంచి వచ్చానని అన్నారు. సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికులు, ఆఫ్లోడింగ్ కార్మికులు వేలసంఖ్యలో ఉన్నారని, వారికి జీవో ప్రకారం వేతనాలు అందజేయాలని, ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఏరియాలో మరిన్ని కొత్తబొగ్గుగనులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలిసిబెస్ట్ కార్మికులు, బెస్ట్ అధికారులు, బెస్ట్ సేవా మెంబర్స్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, సీఎంవోఏఐ ఉపాధ్యక్షులు జి.కళ్యాణ్‌రాం, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నేతలు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, డీవైపీఎం పిబి.అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఐఆర్‌లో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

## - మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 24**



హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(సీఎస్ఐఆర్)లో ఐటీఐ పూర్తిచేసిన వారికి ఉద్యోగాల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఐటీఐలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, ఇనుస్ట్రుమెంట్ మెకానిక్, లేబరేటరీ అసిస్టెంట్, ఎంఎంవీ, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్ కోర్సులు పూర్తిచేసినవారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హతగల వారు ఆన్‌లైన్‌లో తమ ధరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ నెల 26లోపు తమ ధరఖాస్తులను అందజేయాలని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ప్రజలకు మరోసారి అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*దేవరకొండ,(చందంపేట) డిసెంబర్24:*

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై గ్రామాలలో ప్రజలకు మరోసారి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా చందంపేట మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను తనిఖీ చేసి మాట్లాడారు. ముందుగా ఆమె గాగిల్లాపూర్ గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి సర్వేపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెట్ వర్క్ సమస్య వల్ల సర్వే ఆలస్యం అవుతున్నదని సర్వే బృందాలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఒక్క ఇంటిని సర్వే చేసేందుకు ఎంత సమయం పడుతుందని కలెక్టర్ సర్వే బృందాలను అడిగగా నెట్ వర్క్ అందు బాటులో ఉంటే 8 నిమిషాలు పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలతో మాట్లాడుతూ సర్వేపై అవగాహన ఉందా? దేనికోసం సర్వే చేస్తున్నారో తెలుసా? అని అడిగారు. గ్రామంలో 621 అప్లికేషన్ల కు గాను ఇప్పటివరకు 138 దరఖాస్తులు సర్వే చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శేఖర్ కలెక్టర్ కు వివరించారు . చాలామంది గ్రామాలలో లేకపోవడం ,నెట్ వర్క్ సమస్యల వల్ల సర్వే ఆలస్యం అవుతుంది అని పంచాయతీ కార్యదర్శి తెలుపగా, మరోసారి ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహన కల్పించాలని, గ్రామాలలో ముందే టామ్ టామ్ చేయాలని చెప్పారు. ఒకవేళ ఎవ్వరైనా ప్రజాపాలన లో దరఖాస్తు ఇచ్చి ఉన్నప్పటికీ అప్లోడ్ కాకుంటే మరోసారి ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న ప్రజా పాలన మీ సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించాలని, అలా దరఖాస్తు చేసుకున్న కొత్త వారందరికీ ఒక నిర్ధారిత తేదీని ఇచ్చి వారి దరఖాస్తు లను సైతం పరిశీలించడం జరుగు తుందని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం మాత్రమే దరఖాస్తులు తీసు కోలేదని, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డులు, అలాగే ఉచిత విద్యుత్ వంటి వాటికీ కూడా దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బుయ్యా పుల్లమ్మ అనే దరఖాస్తుదారు ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించడమే కాకుండా, ఆమెతో ముఖాముఖి మాట్లాడారు. సర్వే ఎందుకు చేస్తున్నారో తెలుసా ? అని బుయ్యా పుల్లమ్మని అడగగా ఇండ్ల కోసం అని బదులు ఇచ్చారు. నీకు ఇల్లు ఇస్తే ఎక్కడ కట్టుకుంటావని ప్రశ్నించగా? స్థలం ఉందని కొత్త స్థలంలో ఇల్లు నిర్మించుకుంటానని పుల్లమ్మ బదులిచ్చారు. అనంతరం కలెక్టర్ హాంఖ్యా తండా లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ఇప్పటివరకు గ్రామంలో (83) దరఖాస్తులు సర్వే చేశామని ,మంగళవారం ఉదయం నుండి 8 ఇండ్లు చేశామని , సర్వర్ సమస్య వల్ల ఉదయం నుండి కేవలం ఎనిమిది ఇండ్లు మాత్రమే చేసినట్లు పంచాయతీ కార్యదర్శి కలెక్టర్ కు వివరించారు. కేతావత్ పార్వతి నారాయణ దరఖాస్తు దారు ఇంటికి వెళ్లి అక్కడ ఆమెకు సంబంధించిన వివరాలను కలెక్టర్ సమక్షంలో అప్లికేషన్ లో అప్లోడ్ చేయించారు. తండా మొత్తం 291 దరఖాస్తులకు గాను ఇప్పటివరకు 95 పూర్తి చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వివరించారు. కొత్త స్థలాలకు సంబంధించి ఎలాంటి ధృవపత్రాలు లేని వారి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు .ఆ తర్వాత జిల్లా కలెక్టర్ మూర్పు నూతల గ్రామంలో సర్వేను తనిఖీ చేయగా ఈ గ్రామంలో 384 దరఖాస్తుల గాను, ఇప్పటివరకు 143 దరఖాస్తులను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. చాలా మంది హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లినందున ఆలస్యం అవుతున్నదని, వారందరికీ సమాచారం ఇచ్చామని ఎంపీడీవో లక్ష్మి కలెక్టర్ కు తెలియజేయగా వాట్సాప్ ద్వారా సమాచారం అందించి అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్ ను తమ దగ్గర ఉంచుకోవాలని, సర్వే గడువు ముగిసిన తర్వాత తిరిగి అలాంటివారికి సర్వే చేయడం జరగదని స్పష్టం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి జాకబ్, ఆర్డీవో రమణారెడ్డి, చందంపేట ఎంపీడీవో లక్ష్మి ఉన్నారు ,



# వినియోగదారు లకు చైతన్యం కలిగించాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి ,డిసెంబర్ 24 ప్రభాతవార్త :*

వినియోగదారులు ఎక్కడ నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, నకిలీ వస్తువుల మోసాల నుండి బయట పడాలంటే వినియోగదారులలో చైతన్య అవసరమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.నాణ్యమైన వస్తువు సేవలను పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని అన్నారు.ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఉండే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా వినియోగదారుల హక్కుల సంఘాలు వారికి అండగా నిలబడి సేవలందించాలని కోరారు. విద్యావంతులకే కాక సామాన్యులకు కూడా సరైన న్యాయం జరిగినప్పుడే వినియోగదారుల దినోత్సవానికి సార్ధకత అని తెలిపారు. రైతులను చైతన్య పరిచే విధంగా పాటల రూపంలో వినియోగదారులకు చైతన్య పరచాలని వినియోగదారుల సేవా సంఘాలను కోరారు.జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ "మనిషి పుట్టుక నుండి మరణం దాకా అడుగడుగునా వినియోగదారుడే" అని తెలుపుతూ మారుతున్న సమాజంలో అన్ని రంగాలలో డిజిటల్ సేవలు ఆన్ లైన్ సేవలు అందుతున్నట్లే వాటికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కూడా ఆన్ లైన్ వర్చువల్ విధానంలో జరపడం వలన వినియోగదారులకు సమయము డబ్బు ఆదా అవుతాయని తెలిపారు . జిల్లా గ్రామీణ అభివృ ద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళల ద్వారా డిజిటల్ విద్యతో సమాంతరంగా వినియోగదారుల విద్యావిజ్ఞానం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సంవత్సరం ప్రత్యేక అంశంగా " వర్చువల్ విధానంలో వినియోగదారుల కేసుల పరిష్కారం " కాగా ఈ విషయంపై వినియోగదారుల సంస్థల తరఫున శ్రీనివాసరావు మరియు బాలేశ్వర్ పాల్గొని ప్రసంగించారు. వినియోగదారులకు సరైన సేవలు నాణ్యత లోపం లేని వస్తువులు అందించడమే వినియోగదారుల చట్టం ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి జగదీష్ కుమార్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అశ్విని కుమార్, జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఓ రోజా రాణి, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు జేసీబీ దగ్ధం

*బచ్చన్నపేట, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

ప్రమాదవశాత్తు జెసిబి దగ్ధమైన సంఘటన మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచే సుకుంది. బాదితుడి ఫిర్యాదు మేరకు మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అరె రవికుమార్ టిఎస్ 27డి 5228నెంబర్ గల జెసిబి ఆదివారం సాయంత్రం డ్రైవర్ రోజుమాదిరిగానే పని పూర్తయిన తర్వాత జెసిబిని పార్కింగ్ చేశాడు. మరుసటిరోజు సోమవారం ఉదయం ఇంటిముందు ఉన్న చల్ల అనిల్‌రెడ్డి ఫోన్‌చేసి నీ జెసిబి నుండి మంటలు వస్తున్నాయని తెలుపగా వెంటనే వచ్చి చూడగా మంటలు ఉండటంతో తాళం తీసి క్యాబిన్‌లో దట్టమైన మంటలు వ్యాప్తి చెందడంతో వెంటనే చల్లా అనిల్ రెడ్డితో కలిసి అతడి భార్య ముగ్గురం కలిసిపోయి మంటలు ఆర్పివేసినట్లు తెలిపారు. అప్పటికే క్యాబిన్ మొత్తం పూర్తిగా దగ్ధమైందని, జెసిబి పూర్తిగా దగ్ధం కావడంతో తన జీవనోపాధి కొల్పోయనని ఆవేదన వ్యక్తంచేశారు.

# బీసీల హక్కుల సాధనకు ఐక్యమత్యంగా ఉద్యమించాలి

## -రిటైర్ట్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



బీసీల హక్కుల సాధనకు ఐక్యమత్యంగా ఉద్యమించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి,తెలంగాణ అంటెలెట్యూవల్ ఫోరం అధ్యక్షుడు చిరంజీవులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని గోల్డ్‌స్మిత్ కాలనీలోని శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానానికి చెందిన కళ్యాణ మండపంలో జరిగిన బీసీ రిజర్వేషన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అదేవిధంగా ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి, బీసీ సమాజ్ వ్యవస్థాపకుడు సంగెం సూర్యారావు, తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం పాల్గొన్నారు. ఈ



సందర్భంగా అతిధులు మాట్లాడుతూ ... రాష్ట్రంలో బీసీల జనాభా అధికంగా ఉన్నప్పటికి, బీసీలను కులాల వారీగా విడగొట్టి సంక్షేమ పథకాలను అందించడంలో వివక్ష చూపుతుందని ఆరోపించారు. కావున బీసీలు ఐక్యంగా పోరాడి హక్కుల సాధించుకునేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ కన్వీనర్ బొలిశెట్టి రంగారావు, కో.కన్వీనర్ తాళ్ళ రవికుమార్, తమ్మళ్ల వెంకటేశ్వర్లు (టీ.వీ.), కడియం రామాచారి, బండారు నాగేశ్వరరావు, అనుగోజు నర్సింహాచారి, మల్లు యాదవ్, కోపానతి శాంతరావు, అనుమళ్ళ గంగాధర్, రాగం నిర్మలనాథం, ఏకుల రామచంద్రరావు, గండేపల్లి హనుమంతరావు, కొమ్మనపల్లి ఆదినారాయణ, టి.పున్నయ్య, దేవరపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

*దేవరుప్పుల, డిసెంబరు24 ప్రభాతవార్త :*

గుడుంబా స్థావరాల పై దేవరుప్పుల పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. మంగళవారం దేవరుప్పుల మండలం నల్లకుంట తండాలో గుడుంబా కాస్తున్నారని పక్కా సమాచారంతో దేవరుప్పుల ఎస్సై సృజన్‌కుమార్ సిబ్బందితో కలిసి నల్లకుంట తండావెళ్లి బానోత్ బుజ్జి ఇంట్లో 70లీటర్లు, బానోతు జ్యోతి ఇంటిఆవరణలో నిల్వచేసిన 100లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసం చేశారు. అనంతరం వారిని ఎక్సైజ్ శాఖకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై సృజన్‌కుమార్ మాట్లాడుతూ ఎవరైనా గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కానిస్టేబుల్స్ మసూద్ యాకేష్ పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌పై నుంచి జారిపడి వ్యక్తిమృతి

*దేవరుప్పుల, డిసెంబరు 24 ప్రభాతవార్త :*

ట్రాక్టర్‌పై నుండి జారిపడి ఓవ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన ఘటన దేవరుప్పుల మండలంలోని రామ రాజుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం ధర్మపురం గ్రామానికి చెందిన బానోత్ రాజు లక్ష్మక్కపల్లి నుండి జీడికల్‌కు ట్రాక్టర్‌లో ఇటుకలు తీసుకెళుతుండగా ట్రాక్టర్ బ్రేకులు సరిగా రాకపోవడంతో డ్రైవర్ వెంకన్న బ్రేకులు సరిచేసుకుంటుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండి బానోతురాజు జారిపడగా ట్రాక్టర్ అతనిపైనుండి వెళ్లడరో అక్కడికక్కడే మృతి చెందాడు. లక్ష్మణ్‌తండాకు చెందిన బానోత్ సునీత ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు.

